# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 19, ఆగష్టు 2025 16 పేజీలు






# ముంచెత్తిన వాన

మత్తడి పోస్తున్న లక్నవరం చెరువు...
కాల్వపెల్లి వాగులో మహిళ గల్లంతు.
31 అడుగులకు చేరిన రామప్ప నీటిమట్టం...
భారీ వర్షానికి చిగురుటాకుల వనికిన గ్రామాలు.
వరద ముంపుతో ఇసుక మేటలు వేసిన పొలాలు...
కాయ కష్టంపై ప్రకృతి కన్నెర్ర చేసిందంటూ రైతుల కన్నీళ్లు..

మంగపేట మండలంలో అత్యధికంగా 182.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు...

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త. ఆకాశానికి చిల్లుపడిందా అనే విధంగా ములుగు జిల్లాలోని మంగపేట,ఏటూరునాగారం మండలావర్షం కురిసింది.క్లౌడ్ బరస్ట్ జరిగిందా అనే విధంగా సోమవారం తెల్లవారుజాము నుండి వర్షం దంచికొట్టింది.దీంతో రహదారులు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గోవిందరావుపేట, వెంకటాపూర్ ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం, మంగపేట,తాడ్వాయి మండలాల పరిధిలో కురిసిన అతి భారీ వర్షాలకు ఏజెన్సీ ప్రాంతంలోని లోతట్టు వంతెనల పై నుండి ప్రమాదకరంగా వరద ఉధృతి ప్రవహించింది.

## ములుగు జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయం వరద గుప్పిట్లో నివాస గృహాలు


జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు...

## లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన మంత్రి సీతక్క...


2 లో..





# నగరంలో నయా నయీం..

వరంగల్ క్రైం ప్రభాతవార్త : భూ కబ్జాలు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో విధానాన్ని ఎంచుకుంటే గొర్రెకుంట రెవిన్యూ గ్రామంలో ఓ ఇద్దరు విశ్రాంత ఉద్యోగులు మరో ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగి కొత్త పందాను ఎంచుకున్నారు. ముప్పై ఏళ్ల కింద కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులను తాజాగా కబ్జాలకు పాల్పడి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు. 93లో చేసిన కుడా లేఅవుట్ ప్లాట్ల డిపి నంబర్ ను కొనసాగిస్తూ విక్రయాలు చేస్తున్నారు. నాన్ లేఅవుట్ ప్లాట్లకు డిపి నంబర్ వేసి విక్రయిస్తూ ప్రజలను, ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి గంధర గోళం సృష్టిస్తున్నారు.



నకిలీ దస్తావేజులు.. పక్కాగా కబ్జాలు..!
ప్లాట్లల్లో కొనుగోలు చేసి గుంటల్లో రికార్డులోకి
దొడ్డిదారిన డిపి నంబర్ కొనసాగిస్తూ విక్రయాలు
గొర్రెకుంట రెవిన్యూ గ్రామంలో సృష్టిస్తున్న గందరగోళం
సామాన్యులను మోసం చేస్తున్న విశ్రాంత ప్రస్తుత ఉద్యోగులు

2 లో..



వివరాలు 8వ పేజీలో

కలెక్టర్ స్నేహ శబరీష్

## ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి..

# దంచి కొట్టిన వాన...

ములుగు జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయం...

కాల్వపెల్లి వాగులో మహిళ గల్లంతు.

మంగపేట మండలంలో అత్యధికంగా

182.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు...

మత్తడి పోస్తున్న లక్నవరం చెరువు...

31 అడుగులకు చేరిన రామప్ప నీటిమట్టం...

భారీ వర్షానికి చిగురుటాకుల వనికిన గ్రామాలు.

వరద గుప్పిట్లో నివాస గృహాలు...

వరద ముంపుతో ఇసుక మేటలు వేసిన పొలాలు...

కాయ కష్టంపై ప్రకృతి కన్నెర్ర చేసిందంటూ రైతుల కన్నీళ్లు..

లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన మంత్రి సీతక్క...

జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు...

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త.** ఆకాశానికి చిల్లుపడిందా అనే విధంగా ములుగు జిల్లాలోని మంగపేట,ఏటూరునాగారం మండలావర్షం కురిసింది.క్లౌడ్ బరస్ట్ జరిగిందా అనే విధంగా సోమవారం తెల్లవారుజాము నుండి వర్షం దంచికొట్టింది.దీంతో రహదారులు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గోవిందరావుపేట, వెంకటాపూర్ ఏటూరునాగారం,వాజేడు,వెంకటాపురం, మంగపేట,తాడ్వాయి మండలాల పరిధిలో కురిసిన అతి భారీ వర్షాలకు ఏజెన్సీ ప్రాంతంలోని లోతట్టు వంతెనల పై నుండి ప్రమాదకరంగా వరద ఉధృతి ప్రవహించింది.

## కాల్వపెల్లి వాగులో మహిళ గల్లంతు.. మృతి

తాడ్వాయి మండలం కాల్వపెల్లి గ్రామ తుమ్మల వాగులో సారమ్మ (48) అనే మహిళా ఆదివారం రాత్రి గల్లంతై మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మహిళ బహుర్భూమికి వెల్లిందని సమాచారం. భారీ వర్షానికి ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులో కొట్టుకుపోయిందని గ్రామస్తులు తెలిపారు. తనతల్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కూతురు గ్రామస్తులకు ఈవిషయాన్ని తెలిపింది. అప్పటికే చీకటిపడింది. మరుసటిరోజైన సోమవారం గ్రామస్తులు ఊరి వెనుక ఉన్న వాగువెంబడి వెతకసాగారు కొద్దిదూరంలో వాగులో మృతదేహం చెట్టుకు చిక్కుకుని కనిపించింది. ఈవిషయాన్ని పోలీసులకు తెలిపారు.మృతదేహన్ని ఇంటికి తరలించారు.మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.అధికారులు,పోలీసులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి వాగులు,చెరువుల వద్దకి ప్రజలు వెళ్లొద్దని హెచ్చరికలు చేసారు.మంగపేట మండలంలో అత్యధికంగా 182.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు...మంగపేట మండలంలో అత్యధికంగా 182.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది.ఈ ఆకస్మిక వర్షం కారణంగా వచ్చిన వరదల కారణంగా మంగపేట మండల కేంద్రంలోని పలు నివాస గృహాలు జలమయమయ్యాయి.కమలాపురం గ్రామంలో ఉన్న ముంపు ప్రాంతాలలో ఉన్న 15 కుటుంబాలకు చెందిన 60 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.నరసింహసాగర్ గ్రామంలో ఎనిమిది కుటుంబాలకు చెందిన 40 మంది వ్యక్తులను గ్రామపంచాయతీ నరసింహసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిపునరావస కేంద్రానికి తరలించారు.

సమాచారం తెలిసిన వెంటనే మంత్రి సీతక్క ముంపు ప్రాంతాల ప్రజలను పరామర్శించారు.గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు ప్రాంతాల్లో పంట పొలాల్లో ఇసుక మెటలు వేయడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నీరు చెరువులను తలపించింది.మత్తడి పోస్తున్న లక్నవరం చెరువు...గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు 33 అడుగుల 6 అంగుళాల నీటిసామర్థం కలిగి నలక్నవరం చెరువు మత్తడి పోస్తున్న పోస్తుంది.ఇదే క్రమంలో 25 అడుగుల నీటి సామర్థం కలిగిన గుండ్ల వాగు ప్రాజెక్ట్ మత్తడి పోస్తుంది.గత 20 రోజుల క్రితం గంగారం, కొత్తగూడెం మండలాలలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో గుండ్ల ప్రాజెక్టులోకి భారీగా వరద రావడంతో మత్తడి పడింది.163 జాతీయ రహదారి గుండ్ల బ్రిడ్జి, కర్లపల్లి, లక్ష్మీ మ్మపురం, నేతాజీ నగర్, టప్పమంచ, ప్రాజెక్ట్ నగర్ గ్రామాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువులు, మేకలు, వాగులు పొంగిపొలుతున్నందున కాపలదారులు జాగ్రత్తగా ఉండాలని వాగులు దాటవద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఉదృతి పెరిగే అవకాశాలు కనిపిస్తే వెంటనే మాకు సమాచారం అందించాలని గ్రామాలలో ఉన్న ప్రజలకు పలు సూచనలు పసర ఎస్సై అచ్చు కమలాకర్ సూచించారు.31 అడుగులకు చేరిన రామప్ప నీటిమట్టం...వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప ఆలయం సమీపంలో ఉన్న రామప్ప చెరువులో నీటి మట్టం 31 అడుగులకు చేరింది.మారేడుకొండ చెరువు మత్తడి పోస్తుంది.వెంకటాపూర్ మండలంలో పటేల్ కుంట పచ్చర్లకుంట పడాల మల్లయ్య కుంట పాములపర్తి చెరువు, ఉప్పరపల్లి చెరువులు మత్తడిపోస్తున్నాయి.రామప్ప ఆయకట్టు పరిధిలో చిన్నమోరంచ, నడిపి మోరంచ, పెద్దమోరంచలు ఉప్పొంగి ప్రవహించడంతో మోరంచ పరివాహక ప్రాంతం సుమారు రెండువేల ఎకరాల వరకు వరి పొలాలు నీట మునిగి నష్టాల పాలవుతున్నమని రైతులు ఆందోళన చెందుతున్నారని సమాచారంఉదృతంగా ప్రవహిస్తున్న బలకట్టువాగు,కంకల వాగు..వెంకటాపురం చర్ల ప్రధాన రహదారిపై వెంకటాపురం(నూగూరు) మండలంలో ఉన్న బల్లకట్ట వాగు,కంకల వాగు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. క్రమక్రమంగా పెరుగుతున్న ఈ వరద ప్రవాహం వంతెనను తాకి ప్రధాన రహదారి పైకి వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో వెంకటాపురం మండల తహశీల్దార్,ఎంపిడిఓ, రెవెన్యూ సిబ్బంది పంచాయితీ కార్యదర్శి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలలో పర్యటించారు.జలగలంచ వాగులో నీటి ప్రవాహనికి అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు...చినుకు పడితే చాలు చిగురుటాకుల వణికేములుగు జిల్లా పసర,తాడ్వాయి జాతీయ రహదారి మధ్యలో జలగలంచ వాగు అతి ప్రమాదకరంగా గతంలో అనేకసార్లు వరద నీటి ప్రవాహానికి కోతకు గురైంది.ఈ క్రమంలో ముందస్తు జాగ్రత్తగా అధికారులు జలగలంచ వాగు పై ఉన్న కల్వర్టుకి అడ్డం పడిన చెట్లను తొలగించి వరద నీరు సాఫీగా వెళ్లేలా చేపట్టారు.జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తీసుకోవాల్సి న చర్యలపై మంత్రి సీతక్క అధికారులతో సమీక్షి ంచారు. 24 గంటలు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలు జారీచేశారు.పునరవాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

మంగపేట మండలం,కమలాపురంలో వరద భాధితులను వరద ముంపు పరిస్థితుల నుండి కాపాడడానికి వచ్చిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందికి, పునరావస కేంద్రాలలో ఉన్న వరద బాధితులకి తమ వంతు సహాయంగా కమలాపురం యువత బిస్కెట్ ప్యాకెట్స్, తినుబండారాలు పంచారు.ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి రమేష్, గోస్కుల హరీష్, ఎడ్ల వంశీ, కొల్లూరి రాజు, డీజే రాజేష్, బత్తుల శోభన్ పాల్గొన్నారు.











# నగరంలో నయా నయాం

నకిలీ దస్తావేజులు.. పక్కాగా కబ్జాలు..!

ప్లాట్లల్లో కొనుగోలు చేసి గుంటల్లో రికార్డులోకి

దొడ్డిదారిన డిపి నంబర్ కొనసాగిస్తూ విక్రయాలు

గొర్రెకుంట రెవిన్యూ గ్రామంలో సృష్టిస్తున్న గంధరగోళం

సామాన్యులను మోసం చేస్తున్న విశ్రాంత ప్రస్తుత ఉద్యోగులు

**వరంగల్ క్రైం ఆగస్టు18 ప్రభాతవార్త :** భూకబ్జాలు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో విధానాన్ని ఎంచుకుంటే గొర్రెకుంట రెవిన్యూ గ్రామంలో ఓ ఇద్దరు విశ్రాంత ఉద్యోగులు మరో ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగి కొత్త పందాను ఎంచుకున్నారు. ముప్పై ఏళ్ల కింద కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులను తాజాగా కబ్జాలకు పాల్పడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. 93లో చేసిన కుడా లేఅవుట్ ప్లాట్ల డిపి నంబర్ ను కొనసాగిస్తూ విక్రయాలు చేస్తున్నారు. నాన్ లేఅవుట్ ప్లాట్లకు డిపి నంబర్ వేసి విక్రయిస్తూ ప్రజలను, ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి గంధర గోళం సృష్టిస్తున్నారు.

## లే అవుట్ కోసం కొన్నదేంత..

గొర్రెకుంట రెవిన్యూ గ్రామంలో స్వర్ణభారతి హోసింగ్ సొసైటీ పేరుతో సుమారు 35మంది పట్టాదారుల దగ్గర 17నుండి 18ఎకరాల స్థలం 10సర్వే నంబర్లల్లో ఓ వ్యక్తి కొనుగోలు చేసాడు. అనంతరం జిపియే చేసుకుని లేఅవుట్ చేసి వందకుపై చిలుకు ప్లాట్లు విక్రయించారు. 24/93 డిపి నంబర్ తో అధికశాతం ప్లాట్లు టెలికాం ఉద్యోగులు ఓ కమిటీ ఏర్పాటు చేసుకుని కొనుగోలు చేసుకున్నారు. అభివృద్ధి పేరుతో కమిటిలోని సభ్యులు కొందరు ఇరువై యేండ్లనుండి ఇంకనూ చుట్టు పక్కల ప్లాట్లను అమ్ముతూనే ఉన్నారు.

## అమ్ముతున్న స్థలం ఎక్కడిది..

సుమారు ముప్పై ఏళ్ల కింద చేసిన లే అవుట్ వెంచర్ అప్పుడే అమ్ముడు పోయింది. వెంచర్ కమిటీ సభ్యులుగా చెప్పుకునే కొందరు ఉద్యోగస్థులు 98లో నోటరీ దస్థావేజులు సృష్టించి వెంచర్ చుట్టూ పక్కల ఉన్న స్థలాలను విక్రయించిన్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ప్లాట్లల్లో కొనుగోలు చేసి గుంటల్లో రికార్డు ఎక్కించి రెవిన్యూ అధికారులను తప్పుదారి పట్టించారని చెబుతున్నారు. 114నుండి 122,127పది సర్వే నంబర్లల్లో కొనుగోలు చేసి నట్టు దస్తావేజులు సృష్టించి ఒక్క 117 సర్వే నంబర్లోనే రికార్డు ఎక్కారని వివరించారు. నకిలీ దస్తావేజులు తయారు చేసి కబ్జాలకు పాల్పడి భయ బ్రాంతులకు గురి చేస్తున్న విశ్రాంత ప్రస్తుత ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.



# భారీ వర్షంలో విద్యుత్ సరఫరా పునరుద్దరణ

**మలహార్ రావు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

33kv కొయ్యూరు తాడిచర్ల లైన్ లో పిడుగు పాటు వలన 5 ఇనస్లెలెటరు పగిలి పోయి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీనితో వెంటనే స్పందించిన కాటారం ఏడిఈ నాగరాజు అధ్వరంలో సోమవారం రాత్రి 07:30 గంటల సమయంలో భారి వర్షంలో కూడా విద్యుత్ సరఫరాను అందించారు. ఏఈ శేఖర్, లైన్ ఇన్స్పెక్టర్ కిరన్ కాంత్, లైన్ మెన్ శ్రీనివాస్ రెడ్డి, లైన్ మెన్ ప్రవీణ్, లైన్ మెన్ అశోక్, సిబ్బంది, విద్యుత్ అధికారులు అతి త్వరగా స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధించినట్లు తెలిపారు.



# రేగొండలో దొంగ అరెస్ట్

**రెండు ద్విచక్ర వాహనాలు సీజ్**

**రూ.75 వేల నగదు, ఐదు కిలోల**

**కాపర్ వైర్ స్వాధీనం**

**రేగొండ ఆగస్టు 18 ప్రభాతవార్త :**

దొంగతనాలకు పాల్పడుతున్న ఒకరిని రేగొండ పోలీసులు సోమవారం అరెస్టు చేసినట్లు గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కర్నాకర్ రావు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ కరుణాకర్ రావు మాట్లాడారు. మండలంలోని బాగిర్తి పేట క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద స్థితిలో ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి విచారించినట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కాంటాయపాలెం గ్రామానికి చెందిన చర్లపల్లి శివ గత కొంతకాలంగా జయశంకర్



భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం కరకపల్లి గ్రామంలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో తన భార్య తమ్ముడు అయినా



శివరాత్రి లింగ బాబు తో కలిసి శివ గత కొంతకాలంగా రేగొండ, నెల్లికుదురు, లింగాల, దమ్మన్నపేట, ఇతర మండలాలలో దొంగతనాలకు పాల్పడ్డాడు. కాపర్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు, ద్విచక్ర వాహనాలు దొంగతనాలు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో నిందితుడు ఒప్పుకున్నట్లు సిఐ కరుణాకర్ రావు తెలిపారు. నిందితుడు తన వద్ద ఉన్న విద్యుత్ పనుల జ్ఞానాన్ని ఉపయోగించి రాత్రి సమయాల్లో ట్రాన్స్ఫార్మర్లు, కాపర్ వైర్లు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని కత్తిరించి దొంగిలించేవాడని సీఐ పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మండలంలోని బాగిర్తి పేట గ్రామంలో రాత్రి సమయంలో వ్యవసాయంలో మోటర్ కరెంటు తీగలను కత్తిరించి దొంగిలించాడు. మార్చి నెలలో దమ్మన్నపేట గ్రామంలో నిందితుడు తన బామ్మర్ది శివరాత్రి లింగ బాబుతో కలిసి ఒక బీటీ ప్లాంట్ వద్ద జనరేటర్ కేబుల్ కాపర్ వైర్లను కత్తిరించి దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. జులై నెలలో మండలంలోని లింగాల గ్రామ శివారులో ట్రాన్స్ఫార్మర్ వైర్లను కత్తిరించి దొంగిలించినట్లు సీఐ పేర్కొన్నారు. మే నెలలో నెల్లికుదురు మండలంలోని రావిరాల గ్రామంలో నిందితుడు రాత్రి 12 గంటల సమయంలో ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైర్లను దొంగిలించినట్లు తెలిపారు. జులై నెలలో వరంగల్లోని గోవిందరాజుల గుట్ట వద్ద ఏపీ 36 పి 7951 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని, ఆగస్టు నెలలో కొత్తగూడెం లోని సారపాక గ్రామంలో ఏపీ 20 ఏజి 0250 నెంబర్ గల ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు పేర్కొన్నారు. పోలీసులు నిందితుడి వద్ద 75 వేల రూపాయల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 5 కిలోల కాపర్ వైర్ ను బాగిర్తి పేట అడవిలో దాచిన స్థలం నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా శివ పై పలు కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు. ఈ సమావేశంలో రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్, కానిస్టేబుళ్లు ప్రవీణ్, శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## భౌతిక దాడులు హేయమైన చర్య

**తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్**

**జేఏసీ జిల్లా ఇన్ ఛార్జ్ రవి పటేల్**

**చిట్యాల, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పంచిక మహేష్ యాదవ్, అతని కుటుంబ సభ్యులపై ఆగస్టు 15 జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జి రవి పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించి, ఏ లాంటి, పొరపొచ్చాలు జరిగిన సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. మహేష్ యాదవ్ పై వ్యక్తిగత కక్షలు పెంచుకొని భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అభివర్ణించారు. గుడి విషయంలో గొడవలకు పాల్పడడం సరైంది కాదని హితవు పలికారు. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మహేష్ కుటుంబ సభ్యులపై దాడులకు పాల్పడడం విచారకరమన్నారు. గ్రామస్తులు ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రశాంత వాతావరణంలో సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రోడ్డ శ్రీనివాస్, ప్రణీత్, వెంకటేష్, అఖిల్, సమ్మిరెడ్డి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొట్టమొదటి బహుజన వీరుడు పాపన్న గౌడ్

**గోల్కొండ కోటను ఏలిన**

**బహుజన చక్రవర్తి**

**ఆయన పోరాట పటిమను**

**ఆదర్శంగా తీసుకోవాలి**

**పాపన్న గౌడ్ ను కొనియాడిన వక్తలు**

**భూపాలపల్లిలో ఘనంగా**

**పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**

**జయశంకర్ భూపాలపల్లి,ప్రభాతవార్త**

మొట్టమొదటి బహుజన వీరుడు గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ లు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ గౌడ సంఘం జిల్లాకమిటి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలో పాపన్న గౌడ్ డిజే పాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ



తెలంగాణాలో!!అప్పటి పాలకులు, అంతకంతకు పెరుగుతు!!న్న ముస్లింల !!ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి!!గోల్కొండ కోటపై !!బడుగు!!బలెజెందాను!!ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా!!పాపన్న గౌడ్ ప్రస్థానం!!ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం గాని, ఆర్థికబలం గాని, అధికారం గాని ఏమి లేకున్నా, గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు!! ఖిలాషాపూర్!! ని!!రాజధానిగా!!చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడని చెప్పారు. పాపన్న తరపున పోరాడటానికి గెరిల్లా సైన్యాన్ని పెద్ద సంఖ్యలో పెంచుకుని పోరాటాలు కొనసాగించాడని తెలిపారు. 1687 నుండి 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి, !!ఔరంగజేబు!!సైన్యానికి వ్యతిరేకంగా పోరాడడం జరిగిందని, పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ తీరాలకు వెళ్లాడని తెలియజేశారు. ఒక సామాన్య వ్యక్తి శత్రుదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనమని, !!సర్వాయిపేట!!టకోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడని తెలిపారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు!!గోల్కొండ కోటను!!స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించడం జరిగిందన్నారు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నేనని గుర్తు చేశారు. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసని, అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను!!జమిందార్, సుబేదార్లపై తన గెరిల్లా సైన్యంతో దాడి చేయించేవాడని, పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడని తెలిపారు. అతని రాజ్యంలో సామాజిక న్యాయం పాటించేవారని, తాటి కొండలో చెక్ డ్యాం కూడా నిర్మించాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి కంకటి రాజవీరు, జిల్లా నాయకులు ముంజాల రవీందర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కుమారస్వామి గౌడ్, వేణు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పాపన్న గౌడ్ జయంతి వేడుకలపై అధికారుల నిర్లక్ష్యం..**

తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్..భూపాలపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలపై స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకల కార్యక్రమం తూతూ మంత్రంగా కొనసాగించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. అధికారికంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని బహుజన సంఘాల నేతలను ఆహ్వానించి ప్రత్యేకంగా నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడాల్సి ఉండగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, పాపన్న గౌడ్ ను అవమాన పరిచేలా వ్యవహరించారని, దీనికి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని మండిపడ్డారు. అధికారుల తీరు పట్ల తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, వివిధ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరును ఈ సందర్భంగా వారు ఖండించారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నేతలతో పాటు వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.




# కాళేశ్వరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాణహిత, గోదావరి నదులు

-పుష్కర ఘాట్‌ల వద్ద 9.710 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్న ఉభయ నదులు..

-మేడిగడ్డ(లక్ష్మీ బ్యారేజ్)కి కొనసాగుతున్న వరద ప్రవాహం...

-మేడిగడ్డ(లక్ష్మీ బ్యారేజ్) 85 గేట్లు ఎత్తి 4,63,510 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల..

-లక్ష్మీబ్యారేజ్ పూర్తిస్థాయి నీటినిలువ సామర్థ్యం 16.17 టీఎంసిలు..



కాళేశ్వరం, ఆగస్టు 18, ప్రభాతవార్త

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద ప్రాణహిత గోదావరి ఉభయ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని వదలడంతో వాగులు, చెరువుల గుండా భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. మరోవైపు మహారాష్ట్ర నుండి ప్రాణహిత నది వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో కాళేశ్వరం వద్ద గోదావరి నిండుకుండలా ప్రవహిస్తుంది. గోదావరి పుష్కర ఘాట్ వద్ద 9.710 ఎత్తులో ప్రవహిస్తున్న నీరు కాళేశ్వరం జ్ఞాన సరస్వతి పుష్కర ఘాట్ వద్ద ఉభయ నదుల వరద ఉధృతికి 9.710 ఎత్తులో నీరు ప్రవహిస్తుంది. దీంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి వరద ప్రవాహం కొనసాగడంతో లక్ష్మీ బ్యారేజ్ వద్ద 85 గేట్లు ఎత్తి 4,63,510 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం లక్ష్మీ బ్యారేజ్ పూర్తిస్థాయి నీటి నిలువ 16.17 టీఎంసీలుగా సామర్థ్యం కలిగి ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు, నీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితులలో బయటికి వెళ్ళకూడదని, మత్స్యకారులు జాలర్లు వేటకు వెళ్లరాదని, పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మేక మృతి

మహాముత్తారం, ఆగష్టు 18, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన కుంభం సారయ్యకు చెందిన మేక సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మృతి చెందింది. మృతి చెందిన మేక విలువ సుమారు రూ.15,000/- వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందించాలని బాధితుడు సారయ్య వేడుకుంటున్నాడు.

## వింత వ్యాధితో పాడి గేదె మృతి

మహాముత్తారం, ఆగష్టు 18, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన గావిడి మల్లయ్యకు చెందిన పాడి గేదె వింత వ్యాధితో సోమవారం ఉదయం మృతి చెందింది. పాడి గేదె మృతితో నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తరపున సహాయం అందించాలని బాధితుడు మల్లయ్యకు కోరుతున్నాడు.

## వైభవోపేతంగా ఆలయంలో ఏకాహం

-భక్తీ కీర్తనలతో భగవన్నామస్మరణ

మహాముత్తారం, ఆగష్టు 18, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని హనుమాన్ ఆలయంలో ఏకాహంను సోమవారం ప్రారంభించారు. ప్రతి యేడాది శ్రావణ మాసం సందర్భంగా ఏకాహం నిర్వహించడం అనాధిగా వస్తుంది. శ్రావణ మాసం చివరి సోమవారంను పురస్కరించుకొని ఆలయంలో ఏకాహం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం నుండే ఎంతో నియమనిష్టలతో ఉండి ఆలయంలో భగవన్మామస్మరణ చేస్తూ భక్తీ కీర్తనలను భజన బృందం ఆలపించడం జరుగుతుందని ఆలయ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్ తెలిపారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కార్యక్రమంలో అందే భాస్కర చారి, మాజీ సర్పంచ్ మాదరి సమ్మయ్య, ఠాకూర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

మహాముత్తారం, ఆగష్టు 18, ప్రభాతవార్త




మహాముత్తారం మండలకేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో సోమవారం మహాముత్తారం గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం లింగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ కులస్థులు ముక్కెర రాజమల్లు గౌడ్, గడ్డం రాజయ్య గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, మారగోని బాపు గౌడ్, గజ్జెల బాలు గౌడ్, దూలం చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయంలో భక్తులకు భద్రత ఏది..?

-వానరాల బెడదతో భక్తులు ఇబ్బందులు పడుతున్న వైనం

-ఆలయంలో భక్తులు, సిబ్బందిపై వానరాల దాడి

కాళేశ్వరం, ఆగస్టు 18, ప్రభాతవార్త



కాళేశ్వరం-ముక్తీశ్వర స్వామి ఆలయంలో కోతుల బెడద మూలంగా భక్తులకు భద్రత లేకుండా పోయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో వానరాలు రోజురోజుకు రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నాయి. వివరాల్లోకి వెళితే..గత కొన్ని రోజులుగా దేవస్థానం లోపల దర్శనానికి వచ్చే భక్తులను దాడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవలే ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై కోతులు గుంపుగా వచ్చి మోకాలుపై కొరికి దాడి చేశాయి. శ్రావణమాసం కావడంతో అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి ఆలయానికి భక్తులు వస్తుంటారు. దర్శనార్థం వచ్చే భక్తులకు వానరాల బెడద లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. ఇదే విషయమై కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణను సంప్రదించగా భక్తులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారం రోజుల్లోగా కోతులను పట్టేవారిని పిలిపించి సమస్యని పరిష్కరించే విధంగా చూస్తామని వారు తెలిపారు.



## స్వామివారిని దర్శించుకున్న గ్రంధాలయ ఛైర్మన్..

-ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

-ఆశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు

కాళేశ్వరం, ఆగస్ట్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని దక్షి ణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాబు సోమవారం దర్శించుకున్నారు. శ్రావణమాసంను పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శుభానంద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన చేశారు. ఈసందర్భంగా వారికి ఆలయ ఉపప్రధాన అర్చకులు నగేష్ శర్మ వేద పండితులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గందెసిరి మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## 'వార్త' కథనానికి స్పందన

-కాంట్రాక్టర్‌కు ఆలయ అధికారుల నోటీసులు జారీ..!

కాళేశ్వరం, ఆగస్టు 18, ప్రభాతవార్త

నాణ్యత.. నీ చిరునామా ఎక్కడా అనే కథనాన్ని 'ప్రభాతవార్త' ప్రచురించింది. దీంతో ఆలయ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా కానీ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు అనేక నిధులను మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అయినను కానీ సదరు కాంట్రాక్టర్‌లు సంబంధిత భవనాలను నాణ్యత లోపించే విధంగా నిర్మించడంతో కురుస్తున్న వర్షాలకు లడ్డు ప్రసాదంకు సంబంధించిన భవనం నిర్మాణ దశలోనే బీటలు వారి కుంగిపోయింది. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సదరు కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టడం మూలంగానే ప్రజాధనం వృధా అవుతుందని భక్తులు, ప్రజలు జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై ఒక కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టకుండా పర్యక్షేణ లేమితో ఉన్న సంబంధిత అధికారులపై చర్యలు చేపడితే ఇలాంటి సంఘటనలు మరోమారు పునరావృతం కాదని పలువురు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు పశువైద్య శిభిరాలు

-పశు సంపద వృద్ధితో పర్యావరణానికి మేలు

-కాటారం ఏఎంసీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిముల-సమ్మయ్య

కాటారం, ఆగష్టు 18, ప్రభాతవార్త

పశు సంపద వృద్ధితో రైతులతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని కాటారం వ్యవసాయ మార్కెట్ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో 4 మండలాల పశు వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో గల పశువుల వివరాలు, వర్షాకాలంలో పశువులకు వ్యాధుల గురించి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ..ఏఎంసీ తరుపున పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వెటర్నరీ డాక్టర్లు రాజబాబు, ధీరజ్, భరత్ సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం సోమవారం జిల్లా మార్కెటింగ్ అధికారిగా భాధ్యతలు స్వీకరించి కాటారం ఏఎంసీని సందర్శించిన ప్రవీణ్ కుమార్‌ని శాలువాతో సన్మానించారు. సెక్రటరీ లా షరీఫ్, డైరెక్టర్లు మహేష్ తిరుపతి రావు, పిలమారి రమేష్, సదవలి, సిబ్బంది పాల్గొన్నారు.



# పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త




స్థానికంగా పేరుకుపోయిన సమస్యలపై సర్వేలు చేసి సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలో సీపీఎం జిల్లా స్థాయి రూరల్ ప్రాంత వర్క్ షాప్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని మంచినీరు సరిగా రాక ,రోడ్డు సరిగా లేక , డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక వీధిలైట్ల సమస్యలతో కుక్కల బెడద , కోతుల సమస్యలతో ఇలాంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ఎంతోమంది ఇల్లు లేక అనేక మంది ఇండ్ల స్థలాలు లేక రేషన్ కార్డు లేక వృద్ధాప్య వితంతు పెన్షన్లు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ఇలాంటి సమస్యలన్నీ వెలికితీసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక సమస్యలు పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు కృషి చేస్తారని తెలిపారు , రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆ హామీల అమలు కోసం కూడా జిల్లావ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న తెలిపారు, ఈ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య మండల నాయకులు అక్కపెల్లి సుధాకర్, పుచ్చకాయల నర్సింహ రెడ్డి, ఎస్కె అన్వర్, పెండ్యాల సారయ్య, కందికొండ రాజు, కొంగర నర్సింహ స్వామి, కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ ఉదయగిరి నాగమణి బిట్ర స్వప్న గణిపాక విలియం కెరీ, జన్ను రమేశ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్లు గడువు పొడిగింపు

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఆగస్టు 30డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో 20252026 డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి గడువు పొడగింపు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కోఆర్డినేటర్ డాక్టర్ వి పూర్ణచందర్ సోమవారం సమావేశంలో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అతి తక్కువ ఫీజు తో యూనివర్సిటీ అందిస్తున్న గ్రూపులు బీఏ బీకాం బీఎస్సీ. కోర్సులు చదివేందుకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. మరియు సమత ఫ్రీ షిప్ ద్వారా. ఆదివాసీలు, ఆదిమ తెగలు, ట్రాజెండర్లు శారీరక వికలాంగులకు ఉచిత విద్య అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్హతలు రెగ్యులర్ ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్మీడియట్, రెండు సంవత్సరాల ఐటిఐ, డిప్లమా, ఉత్తీర్ణులైన వారు అడ్మిషన్ తీసుకోవాలన్నారు వెబ్ సైట్లులో సంప్రదించాలన్నారు, అలాగే, రెండవ సంవత్సరం మూడో సంవత్సరం ట్యూషన్ ఫీజు ఆగస్టు 30 వరకు చివరిది అని తెలిపారు ఇతర వివరాలకై స్టడీ సెంటర్ శరవాణి మొబైల్ నెంబర్ 7382929577ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది కే నరేష్, బి శివ, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధించాలి

దుగ్గొండి, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుగుణంగా సులభరీతిలో బోధిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల విద్యాశాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం బోధన ఉపకరణాల మండల స్థాయి మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు మెలుకువలు పాటించి విద్యార్థులకు బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి, భద్రమ్మ, డిఆర్‌పిలు రఘుపతి, రామకృష్ణ, శ్రీవిద్య, సాంబయ్య, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 18, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తున్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు ప్రతి ఇంటికి వెళ్లి టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కాల్చివడపోసిన నీరు త్రాగాలన్నారు. వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎం కత్తి సరస్వతి, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వాయిపాపన్న జయంతి వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట గౌడ సంఘం కార్యాలయం ఆవరణంలో మోకుదెబ్బ మండల అధ్యక్షుడు గొడిశాల మల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. గౌడ కులస్తులు ఐక్యతను చాటుకోవాలన్నారు. గౌడ కులస్తుల సంక్షేమానికి పాపన్న ఎంతో కృషి చేశాడన్నారు. బహుజనుల హక్కుల కోసం చేపట్టిన పోరాటం మరిచిపోలేనిదన్నారు. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు జోరు వీరయ్యగౌడ్, మంద యాకయ్యగౌడ్, గొడిశాల సురేందర్‌గౌడ్, దొంతి శ్రీనివాస్‌గౌడ్, బొనగాల రమేష్‌గౌడ్, సాంబయ్యగౌడ్, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జల్లి హైస్కూల్‌లో కృత్యమేళ కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అభ్యాసన కృత్యమేళ కార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయి కృత్యమేళలో విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబీట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో శ్రీవాణి వాటిని ఆసక్తిగా తిలకించారు. అలాగే వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే ఇలాంటి కృత్యమేళ చేయడం ఎంతో మంచిదన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఇలాంటి ఎగ్జిబీట్లను రూపొందించవచ్చన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎగ్జిబీట్స్ రూపొందించడంలో సలహాలు సూచనలు అందివ్వాలన్నారు. కాగా మండల స్థాయిలో విజేతలకు త్వరలో జరిగే జిల్లా స్థాయి కృత్యమేళ కార్యక్రమంలో పాల్గొంటారని ఎంఈవో సరళ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాల హెచ్‌ఎంలు ప్రభాకర్‌రావు, అబ్జర్వర్లు సంతోష్, హరి, అనిత, భద్రయ్య, ఈర్య, వెంకన్న, కట్టస్వామి, నర్సింహారెడ్డి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయిపాపన్న జయంతి వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాఖాల రోడ్డు సెంటర్‌లో సర్వాయిపాపన్న విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ సోల్తి సారయ్యగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పుల్లూరు స్వామి, పంజాల రాజు, సోల్తి సాంబయ్య, గండు రవి, వేముల సాంబయ్య, మచ్చిక రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయిపాపన్న అనగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడని పాపన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా జన గామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

# సీపీఎస్‌ను రద్దు చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 18, ప్రభాతవార్త

సీపీఎస్‌ను రద్దు చేయాలని పిఆర్‌టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి వాంకుడుతో వీరన్ననాయక్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో పిఆర్‌టియు టిఎస్ మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ ఇందిరా పార్కులో నిర్వహించే శాంతియుత మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌కె అహ్మద్‌పాషా, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, జిల్లా కార్యదర్శి రఘుపతి, ఉపాధ్యయులు తిరుపతిరెడ్డి, దివ్య, స్వప్న, నాగిరెడ్డి, రవి, అరుణ్, రాజుగౌడ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవి పేటలో జోరుగా గుడుంబా తయారీ విక్రయాలు

**వాడ వాడకు గుడుంబా విక్రయ కేంద్రాలు**

**అనారోగ్యం బారిన పడి మృతి చెందుతున్న ప్రజలు**

**పట్టించుకోని ములుగు ఎక్సైజ్ అధికారులు**

**గుడుంబాస్తావరాన్ని ధ్వంసం చేసిన యువకులు**





**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ మ్రదేవి పేట గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీనిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామానికి చెందిన యువజన నాయకుడు బండ నితిన్ ఆధ్వర్యం లో యువకులు తయారీ కేంద్రాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. యువకులు 100కు సమా చారం ఇచ్చినట్టు తెలిపారు. గుడుంబా తయారీ విక్రయ కేంద్రాలు ఈ గ్రామంలో అధికంగా ఉండడంతో ప్రజలు గుడుంబాకు బానిసలై అనారోగ్యం బారిన పడి మృతి చెందుతున్నారు. దీనితో వారి కుటుంబ సభ్యులు అనాధలవు తున్నారు. లక్ష్మీ మ్రదేవి పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల పూసేవేర్లపల్లి, ఎస్సీ కాలనీ, లంబాడి తండా, రాజేశ్వరావు పల్లి తదితర ఆవాస ప్రాంతాలలో గుడుంబా విక్రయాలను కుటీర పరిశ్రమగా చేసుకొని విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన కొంత మంది విసిగి వేసారి గుడుంబా విక్రయ కేంద్రాల సమాచారాన్ని ఎక్సైజ్ పోలీసులకు ఇచ్చినప్పుడు వారు వచ్చి వారి ఇళ్లపై దాడి చేసి కేసులు నమోదు చేస్తున్నారు. తప్ప చిత్తశుద్ధితో గ్రామాన్ని మొత్తం గాలించి తయారీ కేంద్రాలను విక్రయ కేంద్రాలను గుర్తించక పోవడంతోనే ఈ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. లంబాడి తండాకు చెందిన నందా దంపతులుగ్రామానికి చెందిన పూసవేర్లపల్లి గ్రామంలో ఎవరు లేని ఒక ఇల్లు అద్దెకు తీసుకొని ఆ ఇంట్లో ప్లాస్టిక్ డ్రమ్ములు, చక్కెర, బెల్లం, ఈస్ట్, పటిక అంబర్లు, గుట్కాలు కలిపి బెల్లం పానకం తయారు చేసి గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారు. ప్రతిరోజు తయారుచేసిన గుడుంబా ను ఉదయాన లక్ష్మీ మ్రదేవి పేట గ్రామంలోని విక్రయ కేంద్రాలకు చుట్టుపక్కల గ్రామాలకు సైకిల్ పై పెట్టుకుని సరఫరా చేస్తారు. గత కొంతకాలంగా ఇది జరుగుతుండగా నిగా పెట్టిన యువకులు, సోమవారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో గుడుంబా స్థావరంపై దాడి చేసి సుమారు 1000 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. అందులో కలిపే ప్రాణాంతకమైన రసాయనాలను చక్కెర బెల్లం గుర్తించారు. ధ్వంసం చేసిన విషయం మా దృష్టికి వచ్చింది విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం వెంకటా పూర్ ఎస్ఐ చల్ల రాజులక్ష్మీ మ్రదేవి పేటలో గుడుంబా తయారు కేంద్రంలో బెల్లం పానకం యువకులు ధ్వంసం చేసిన విషయం మా దృష్టికి వచ్చిందని, విచారణ జరిపి తయారీదారులపై తగిన చర్యలు తీసుకుంటామని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ప్రభాతవార్తకు తెలిపారు.

# విధుల నుండి అన్యాయంగా తొలగించారు

**అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన బాధితుడు**

**కాళ్లు మొక్కిన కనికరించలేదు**

**అనర్హులను, జూనియర్లను విధుల్లో తీసుకున్నారు.**

**విచారణ జరిపి చర్యలు తీసుకొని న్యాయం చేయాలి**



**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** అనర్హులను విధుల్లోకి తీసుకొని అన్ని అర్హతలు ఉన్న తనను విధుల నుండి తొలగించడం అన్యాయమని నీటి పారుదల శాఖ లో ఔట్సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న శివ మోహనకృష్ణ ములుగు అడిషనల్ కలెక్టర్కు ఇచ్చిన వినతిపత్రంలో ఆవేదన చెందారు. వినతి పత్రంలో అతడు పేర్కొన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2015 వ సంవత్సరంలో పోరుగు సేవలు విభాగం నుండి ఇరిగేషన్ శాఖలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగంలో చేరాడు. నాటి నుండి నేటి వరకు ఎంతో క్రమశిక్షణతో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్ రీ ఆర్గనైజేషన్ ప్రక్రియలో భాగంగా మరిపెడ బంగ్లాకు మహబూబాబాద్ డివిజన్ మార్చడం జరిగింది. మరల తదుపరి ములుగు యూనిట్కు బదిలీ చేసినారు. అనుకోని విధంగా పొరుగు సేవలు విభాగం నుండి పనిచేస్తున్న తొమ్మిది మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను ప్రభుత్వం ఆదేశానుసారం ఐదుగురిని మాత్రమే కొనసాగించేలా ఆదేశాలు వచ్చేయని తెలిపారు. నీటిపారుదల శాఖలో గత పది సంవత్సరాలు ఉద్యోగం చేస్తున్న అందరికంటే సీనియర్ను తనను విధులనుంచి చెప్పా పెట్టకుండా తొలగించినారని, ఆయన ఆవేదన చెందారు. తనను కాదని ఎలాంటి అర్హతలు అనుభవం లేని సీనియార్టీ లేని వ్యక్తులను విధుల్లోకి తీసుకున్నారనీ ఆరోపించారు. తనకు భార్య, పిల్లలు, వృద్ధ దంపతులు ఉన్నారని ఉద్యోగం నుండి తొలగించడంతో తన కుటుంబం రోడ్డున పడిందని ఆయన తెలిపారు. తనను విధుల్లోకి తీసుకోవాలని అధికారుల కాళ్ళ వేళ్ళ పడ్డప్పటికీ కనికరించలేదని శివ మోహన్ కృష్ణ ఆవేదన చెందారు. జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తిరిగి విధుల్లో తీసుకోవాలని ఆయన అధికారులను వినతిపత్రంలో కోరారు. కాగా ఈ విషయంపై నీటిపారుదల శాఖ జిల్లా స్థాయి అధికారులను సంప్రదించగా వారు నిబంధన మేరకే డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. వారు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని వారు స్పష్టం చేశారు.

# భూక్య జంపన్న ఆధ్వర్యంలో 20వ ఉచిత కంటి వైద్య శిబిరం

**145 మందికి ప్రజలకు వైద్య పరీక్షలు**



**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రజా సేవలో నిరంతరం ముందుండే బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఇది ఇప్పటివరకు జరిగిన 20వ విడత కంటి వైద్య శిబిరం కావడం గమనార్హం.ఈ శిబిరాన్ని ములుగు పట్టణంలోని గ్రామ పంచాయతీకి వెళ్లే రహదారిలోని జంపన్న కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు పెద్దఎత్తున హాజరై తమ కంటి సంబంధిత సమస్యల కోసం వైద్య సలహా తీసుకున్నారు.శిబిరంలో మొత్తం 145 మంది వ్యక్తులు తమ కంటి లోపాలను పరీక్షించించుకోగా, వారిలో 38 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఆయా లబ్ధిదారులను హైదరాబాద్లోని ప్రసిద్ధ శంకర కంటి హాస్పిటల్ కు ఆపరేషన్ నిమిత్తం తరలించేందుకు ఏర్పాట్లుచేయడం జరిగింది. ఈ సదుపాయాన్ని పూర్తిగా ఉచితంగా అందించడం విశేషం.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, "ఊర్లలో ఉండే పేద, మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే ఈ శిబిరాల ఉద్దేశ్యం. కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనది. దీని పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా, అవసరమైతే ఉచితంగా శస్త్రచికిత్స వరకూ సహాయం చేయాలన్నదే నా సంకల్పం" అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపట్టబోతున్నట్లు ఆయన తెలియజేశారు. ఆయన ప్రజలకు సేవ చేసే తన నిబద్ధతను మరోసారి ఈ శిబిరం ద్వారా చాటిచెప్పారు. శిబిరానికి వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు జంపన్న ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.సామాజిక బాధ్యతతో, ప్రజల పట్ల నిబద్ధతతో సేవా మార్గంలో ముందడుగు వేసిన ఈ కంటి వైద్య శిబిరం ములుగు ప్రజల్లో హర్షాతిరేకాలు కలిగించింది.

# మావోయిస్టు కదిలికలపై అప్రమత్తం..

**ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త** మావోయిస్టు కదిలకలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ పి శివ ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు. సోమవారం వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం(నూగూరు) సిఐ ముత్యం రమేష్, వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి, ప్రొబిసినరి ఎస్సై తిరుపతి రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# ములుగు జిల్లాలో భారీ వర్షాలు

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** రాష్ట్రంలో భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో మరియు ములుగు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యం లో లోతట్టు ప్రాంతాలలో మరియు గోదావరి పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ ఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని మరియు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, చెరువులు,కుంటల యొక్క పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని, ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షిణ సహాయం కోసం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు (SDRF), జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (DDRF) బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియచేశారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# అనుమానస్పద మృతి

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార**



వెంకటాపురం మండలం బెస్త గూడెం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు... బెస్తగూడెం గ్రామంలో అనుమానస్పద మృతి చెందిన సంఘటన గ్రామస్తులను కలిసివేసింది. గ్రామానికి చెందిన గజ్జల బాబురావు తండ్రి లక్ష మ్మయ్య (లేటు)వయసు( 46 ) అనుమానాస్పద స్థితిలో ఇంటి వద్ద మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని తమ్ముడు గజ్జల సడల బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి తెలిపారు.

# రూ.3 కోట్ల 40 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ములుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో రూ. 3 కోట్ల 40 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని బొడ్రాయి నుండి రాజేశ్వరరావు పల్లె వాటర్ ట్యాంకు వరకు సుమారు ఒక కిలోమీటర్ వరకు రూ.1 కోటి 60 లక్షల సి ఆర్ ఆర్ గ్రాంట్ తో పనులు చేపట్టనున్నారు. అలాగే వాటర్ ట్యాంక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రూ. 1 కోటి 80 లక్షల ఎమ్మార్ ఆర్ గ్రాండ్ తో సిసి రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఈ రోడ్డు ఏర్పాటుతో గ్రామంలో ప్రధాన రహదారుల గుండా వెళ్లే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండనుందని అధికారులు తెలిపారు. రూ.3 కోట్ల 40 లక్షల నిధులు వెచ్చించి పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మేడారం,,ఊరట్టం లో సీతక్క పర్యటన

**జంపన్నవాగు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,**
**జంపన్నవాగు, తూముల పరశీలించిన మంత్రి,**
**అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు,,**
**వర్షం పెరిగె అవకాశం ఉన్నందు న జాగ్రత్త,**
**ములుగు డి ఎస్పి,, కాంగ్రేసు నాయకులతో కలిసి సందర్శన**
**శిశు,,పంచాయితీరాజ్ శాఖల మంత్రి సీతక్క,**

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 18)** భారీ వర్షాలకు మేడారం సమీపంలోని జంపన్నవాగు, ఊరట్టంలోని తూముల వాగుపొంగి ప్రవహిస్తున్నాయి. ఈవిషయాన్ని తెల్సుకున్న మంత్రిసీతక్క మేడారం,ఊరట్టం గ్రామాలను సోమవారం సందర్సించారు. మొదటగా ఊరట్టం సమీపంలొప్రవహిస్తున్న తూములవాగును పరశీలించారు. వరద ఉదృతి పంటలపై పడకుండా ఉండేందుకు కరకట్ట కట్టించాలని గ్రామస్తులు మంత్రిదృష్టికి తెచ్చారు. వర్షాలు తగ్గిన తర్వాత ఈ పనులు చేయించుటకు చర్యలు చేపడుతున్నట్లు సీతక్క గ్రామష్తులకు, రైతులకు చెప్పారు. ఊరట్టం తూముల వాగుప్రవాహామె బాగుపోలాల్లోకి వస్తుందని రైతులు తెలిపారు. నాలుగురోజుల కిందట భారీవర్షాలకు వాగు ఉప్పొంగి వరి,,పత్తి పంటలను ముంచిందని రైతులు మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ..వాగులకు కరకట్టలు నిర్మించాలె, వాగుల వరద పడకుండా తాత్కాలికంగా పనులు చేయించాలని అదికారులు, కాంగ్రేసునాయకులు మంత్రిదృష్టికి తెచ్చారు ములుగు డి ఎస్పి రవీందర్, మరికొందరి వాగుప్రవాహన్ని పరశీలించి తాత్కాలికంగా ఎదోకటి పనులు చేపట్టితేనే పంటలు నీటమునుగ కుండా ఉంటుందన్నారు. ఈరెండు, మూడు రోజుల్లొ వర్షాలు తగ్గితె ఆతర్వాత ఏదైన ఒకటి చూడాలని సూచించారు. మంత్రి వెంబడి ములుగు డి ఎస్పి రవీందర్, ఎంపి డి ఓ, ఎస్సై శారీకాంత్ రెడ్డి, పస్రా పోలీసులు, జిల్లాగ్రంథాలయ చైర్మెన్, రవిందర్ నాయక్



,మార్కెట్ చౌర్ పర్సన్ రేగకళ్యాణి, జిల్లా అద్యక్షుడు పైడాకుల అశోక్, తాడ్వాయి, మండల అద్యక్షులు బొల్లుదేవెందర్, మాజి ఎంపుటీసి బత్తినిరాజు, సాకారసంఘం చైర్మెన్ పులిసంపత్ గౌడ్, పాకసాంబయ్య, పీరీల వెంకన్న అనంతరెడ్డి, ఊరట్టం గ్రామస్తులు. ..అదుకారులు అందు బాటులో ఉండాలె,!!!!!!!!!!!!అధికవర్షాలకు ప్రజలను కాపాడెందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క ఆదేశించారు. జంపన్న వాగువద్దకు వచ్చారు. వాగుప్రవాహం తగ్గుముఖం పట్టింది అందరు ఊపురి పీల్చుకున్నారు..వర్షాలు రాత్రికి పెరిగితె వాగులు పొంగే అవకాశం ఉందని సీతక్క సూచించారు. అధికారులంతా అందుబాటులో ఉన్నట్లయితె, కాపాడెందుకు, సురక్షిత ప్రాంతాలకు పంపవచ్చని తెలిపారు. ప్రజలు కూడ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మేడారం, రెడ్డిగూడెం, కొత్తూరు. కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రేసుపార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.మంత్రిసీతక్క మేడారం, ఊరట్టం గ్రామాలను సందర్సించి ప్రజలను కలుసుకుని మాట్లాడటం ప్రజలు, రైతులు, నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# లక్నవరం, గుండ్ల వాగు ప్రాజెక్టు ఆరు అంగుళాలతో అలుగులు

**భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలకు**
**పొంచి ఉన్న ప్రమాదం.**
**పొంగిపొరుతున్న వాగులు వంకలు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలో గత రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో, సోమవారంఆరు గంటల సమ యానికి 18:5 సెంటీమీటర్ల వర్షం వర్షపాతం నమోదై నట్టుగా అధికారులు తెలిపారు. అదే విధంగా తెల్లవార్లు అదే వర్షపాతం కొనసాగు తుందని అన్నారు. లక్నవరం చెరువు33: ఫీట్ల6 ఇంచుల సామర్థం కలిగి ఉన్నది. గత 20 రోజుల క్రితం వర్షానికి చెరువులోకి 28 ఫీట్ల నీరు రాగా, ఈ నెల 16వ తేదీన శనివారం 12:30 నుంచి, ఉదయం 6 గంటల సమయానికి భారీ వర్షం కురవడంతో,చెరువులోకి ఉదయం ఎనిమిది గంటల సమయానికి, 32 ఫీట్ల ఆరు ఇంచుల నీరు చెరువులోకి వచ్చింది. అలాగే ఇల్లందు, కొత్తగూడెం, మండలాల్లో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షానికి, చెరువులోకి భారీ వరద నీరు సాయంత్రం ఐదు గంటల సమయానికి రావడంతో, లక్నవరం చెరువు మత్తడి పర్వాలు తొక్కింది. లక్నవరం ఆయకట్టు 8594 ఎకరాల నీరు అధికారికంగా, రైతులు పంట పొలాలు పండిస్తున్నారు. అలాగే లక్నవరం చెరువు కింద ఉన్న కాలువలు నరసింహుల కాలువ, కోట కాలువ, శ్రీరాం పతి, కాలువల ద్వారా చెరువు నీరు అందిస్తున్నారు. అలాగే అనాధికారికంగా లక్నవరం చెరి కింద మూడు కాలువలు ఉన్నాయి. ఆయా పరిధిలలో



అనధికారికంగా రైతులు కాలువలలో మోటర్లు ద్వారా ప్రతి కాలువకు సుమారుగా 3000 నుంచి 3500 వరకు అనధికారికంగా లక్నవరం చెరువు నీరు పారుతుంది. మూడు కాలువలకు కలిపి సుమారుగా పదివేల ఎకరాలకు పైగా లక్నవరం చెరువు పంటలకు నీరు అందిస్తుంది. గుండ్ల వాగు ప్రాజెక్ట్ 25 ఫీట్ల సామర్థం కలిగి ఉంది. గత 20 రోజుల క్రితం గంగారం, కొత్తగూడెం, మండలాలలో భారీ వర్షాలు కురవడంతో, గుండ్ల ప్రాజెక్టులోకి భారీగా వరద రావడంతో,గుండ్ల వాగు ప్రాజెక్ట్ మత్తడి పరవాలు తొక్కుతుంది. గుండ్ల వాగు ప్రాజెక్ట్ అధికారికంగా 4500 ఎకరాల సాగునీరు రైతుల పంట పొలాలకు అందిస్తుందని ఐబీ అధికారులు తెలిపారు. అనాధికారికంగా మూడు వేల ఎకరాల పైచిలుక రైతులు ఈ ప్రాజెక్టు కింద వరినాట్లు వేశారు. ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాలు కర్లపల్లి, లక్ష్మీపురం, అమృతండా, చందూర్ తండా, మాను తండా, తండాలలో సుమారుగా అధికారికంగా అనాధికారికంగా 8500ఎకరాలను రైతులు నాట్లు వేశారు. సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గుండ్ల వాగు ప్రాజెక్టు లోకి భారీగా వరదరావడంతో పెద్ద ఎత్తున అలుగు పోస్తుందని, అధికారులు ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ సృజన్ కుమార్, మండల అభివృద్ధి అధికారిని జంపాల మమత, గ్రామాలకు వెళ్లి, ప్రాజెక్టు మత్తడిని పరిశీలించి, కర్లపల్లి, లక్ష్మీపురం కార్యదర్శులు గ్రామాలలో ఉండాలని సూచించారు. పసర ఎస్. ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బందితో కలిసి, గోవిందరావుపేట దయ్యాలవాగు బ్రిడ్జి ప్రక్కన ఉన్న ఇండ్లలోకి వరద వచ్చే అవకాశాలు ఉన్నాయని, చెరువు ఒక ఫీట్ ఎత్తుతో మత్తడి పోస్తుందని, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాగే పసర ఎస్సీ కాలనీ, అభ్యుదయ కాలనీ, పసర 163 జాతీయ రహదారి గుండ్ల బ్రిడ్జి, కర్లపల్లి, లక్ష్మీపురం, నేతాజీ నగర్, టప్పమంచ, ప్రాజెక్ట్ నగర్ గ్రామాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువులు, మేకలు, వాగులు పొంగిపొలుతున్నందున కాపలదారులు జాగ్రత్తగా ఉండాలని వాగులు దాటవద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఉదృతి పెరిగే అవకాశాలు కనిపిస్తే వెంటనే మాకు సమాచారం అందించాలని గ్రామాలలో ఉన్న ప్రజలకు పలు సూచనలు పసర ఎస్సై అచ్చు కమలాకర్ సూచించారు.

## గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ఏటుర్‌నాగారం ఆగస్టు 18:** మండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాట్ మరియు పూ సూరు గోదావరి బ్రిడ్జి సమీపంలో గోదావరి వరద ఉధృతిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )సోమవారం అధికారులతో కలిసి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏ లాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామన్నగూడెం మీదుగా మంగపేట మండలానికి మంత్రి సీతక్క బయలుదేరి వెళ్లారు. ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న పార్టీ అధ్యక్షులు చిటమట రఘు జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, ముక్కెర లాలయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గౌస్, శివాలయం కమిటీ చైర్మన్ మదుగూరి ప్రసాద్, కట్కూరి రాధిక ,గీ కురు భాగ్య ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు



# ఏటూర్‌నాగారం వార్త

## మండల వ్యాప్తంగా వర్ష బీభత్సం జనజీవనం అస్తవ్యస్తం

**పొంగిపొర్లుతున్న వాగులు, రాకపోకలు నిలిపివేత**
**అప్రమత్తమైన అధికార యంత్రాంగం**
**ప్రజలు స్వీరక్షణ పాటించాలంటూ వినతి**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 18:** ఏటూరు నాగారం మండల వ్యాప్తంగా సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కుండ పోతగా కురిసిన వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మండలం లోని కొండాయి జంపన్న వాగు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో బోటు లను నిలిపివేసి రాకపోకలు నిలిపి వేశారు .స్థానిక తహసిల్దార్ జగదీశ్వర్ వాగు ఉధృతిని పరిశీలించి అధికారులను అప్రమత్తం చేసి అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవ్వరుప్రయాణించవద్దని అధికారులకు సూచించారు. ఏటూరు నాగారం కమలాపూర్ ప్రధాన రహదారిపై కొమురం భీం ఎస్టి కాలనీ సమీపంలో భారీ వృక్షం రోడ్డుపై నేలకొరగ గా రాకపోకలు నిలిచిపోవడంతో వెంటనే స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు జెసిబి సహాయంతో చెట్టును తొలగించారు.జీడి వాగు సోమవారం ఉదయం నుండి ఉదృతంగా ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అధికారులు బారికెడ్లు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వర్షపు వరద నీరు చుట్టుముట్టడంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అధికారులు జెసిబి సాయంతో వరద నీరు పోయేందుకు ఏర్పాటుచేసి శానిటేషన్ నిర్వహించారు. భారీ వర్షం నేపథ్యంలో మండల కేంద్రంలోని తోకల మహేశ్వరి ఇంటి పై కప్పు కూలడంతో అధికారులు అప్రమత్తం చేశారు. మండలంలోని గోగుపల్లి గ్రామంలో గోగుపెల్లి వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో వరద ఉధృతికిప్రధాన రహదారి ఆంజనేయ గుడి సమీపం వరకుకోతకు గురైంది. గ్రామం చుట్టూ వరద నీరు చేరింది. రామన్నగూడెం గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక కు చేరువలో ప్రవహిస్తుంది.భారీ వర్షాల నేపద్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ స్వీయ రక్షణపాటించాలని కోరుతున్నారు

## కాల్వపెల్లి వాగులో మహిళ గల్లంతు,,!!

**వాగులో కొట్టుకుపోయి చెట్టు వద్ద మృదదేహం లభ్యం,**
**కాల్వపెల్లిలో నెకున్న విషాదం**

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 18)** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాల్వపెల్లి ఊరివెనుక గల తుమ్మల వాగులో మహిళా ఆదివారం రాత్రి గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సోలం సారమ్మ (48) అనేమహిళ బహుర్భూమికి వెల్లిందని గ్రామస్తులు, తెలిపారు. భారీవర్షానికి వాగు



పొంగింది. జారిపడివాగులో కొట్టుకు పోయిందని గ్రామస్తులు తెలిపారు. ఈవిషయం మంజలం, జిల్లా వ్యాప్తంగా తెలవడంతో అధికారులు,,పోలీసులు అప్రమత్తం చేశారు. మేడారం పరిసర గ్రామాలలో పర్యటించి వాగులు,చెరువుల వద్దకు వెద్దవద్దని నిషేదాజ్ఞలు విధించారు.. తనతల్లి ఇంటికి తిరిగి రాకపోవడంతొ కూతురు గ్రామస్తులకు ఈవిషయాన్ని తెలిపింది. అప్పటికే చీకటిపడింది. మరుసటిరోజైన సోమవారం గ్రామస్తులు ఊరివెనుకాల వాగువెంబడి వెతకసాగారు కొద్దిదూరంలో వాగులో మృతదేహం చెట్టుకు చిక్కుకుని కనిపించింది. ఈవిషయాన్ని పోలీసులకు తెలిపారు. మృతదేహన్ని ఇంటికి తరలించారు. కూతురు,భర్త హన్మంతు రోదించసాగారు. మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శతాబ్దాల ఆనవాళ్లకు ఫొటోలే సజీవ సాక్ష్యం

( పరకాల ప్రభాత వార్త)



నేటి వేగవంతమైన ప్రపంచంలో క్షణాలు రెప్పపాటులో గడిచిపోతున్నాయి. ఫొటోగ్రఫీ కళా రూపంగా నిలుస్తుంది. మనం మళ్లీ గడిచిపోయిన క్షణాలను గుర్తు చేసుకుని ఆనందించడానికి ఫొటో సాక్షంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఫొటోకు ఎంత ప్రాముఖ్యత ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఒక్క ఫొటోను మన జీవితాంతం గుర్తుండి పోయే జ్ఞాపకంగా దాచుకుంటారు. ఇప్పుడున్న టెక్నాలజీతో చాలా మంది ఏం చేసిన తమ కల్లెదుట చిన్న సంఘటన ఏం జరిగినా ఫొటో క్లిక్ మనిపిస్తుంటారు. నిత్యం స్మార్ట్ ఫోన్‌లో ఫొటోలను తీసుకుని సోషల్ మీడియాల్లో షేర్ చేస్తూ దాని ప్రత్యేకతను అందరికీ తెలిసేలా చేస్తున్నారు. ఎంత దూరంలో ఉన్నా సరే ఫొటో ద్వారా తమ గురించి ఎదుటి వారికి అర్థమయ్యేలా చేసేస్తున్నారు. అలాగే ఎలాంటి కేసులో అయినా కొన్నిసార్లు ఫొటోలే కీలకం అవుతున్నాయి.అయితే ఫొటోగ్రఫీ డేను మొదట జనవరి 9న 1839 డాగ్యురోటైప్‌ను ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధికారికంగా ఆమోదించింది. ఏడు నెలల తర్వాత ఫ్రెంచ్ ప్రభుత్వం ఆగస్టు 19, 1839న పరికరం కోసం పేటెంట్‌ను కొనుగోలు చేసింది. డాగ్యురోటైప్ ఆవిష్కరణను ప్రపంచానికి బహుమతి అని పిలుస్తారు. ఇది అందరికీ ఉచితంగా అందుబాటులో ఉంచబడింది. ఈ రోజు మనం ఫొటోగ్రాఫ్‌లను ఎలా తీయాలో, మన జీవిత క్షణాలను ఎలా పంచుకోవాలో విప్లవాత్మకమైన సాంకేతిక పురోగతికి నివాళిగా మాత్రమే కాకుండా, లెన్స్ వెనుక ఉన్న కళాత్మకత, సృజనాత్మకతకు ఇది ఒక వేడుక కూడా.ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం.ఆధునిక యుగంలో అవనిపై విరిసిన ఇంద్రధనస్సే ఫొటో! కాలానికి కళ్లెం వేసి, దృశ్యాన్ని సజీవం చేసే ఫొటోగ్రఫీకి వందల ఏళ్ల చరిత్ర ఉంది

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెం చుకోవాలి

ఐనవోలు,ప్రభాతవార్త




మారుతున్న కాలానికి అనుగు ణంగా విద్యార్థులు నైపుణ్యా న్ని పెంపొందించుకోవాలని వా గ్దేవి విద్యసంస్థల సంయుక్త కా ర్యదర్శి డాక్టర్ సి.సత్యపాల్ రెడ్డి సూచించారు.సోమవారం బొల్లి కుంట సమీపంలో గల వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ లో బీటెక్ ప్రథమ సంవత్సరం వి ద్యార్థుల ఓరియంటేషన్ కార్య క్రమాన్ని విజయవంతంగా ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాగ్దేవి విద్య సంస్థల సంయుక్త కార్యదర్శి డాక్టర్ సత్యపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు.వాగ్దేవి విద్యా సం స్థల్లో అందిస్తున్న ఆధునిక సౌక ర్యాలు, ప్రాజెక్ట్స్,పరిశోధన,సా ఫ్ట్ స్కిల్ శి క్షణను వినియోగిం చుకొని మంచి విజ్ఞానం,నైపు ణ్యం,విలువలు,పరిశ్రమ అను సంధానం పరంగా మెరుగుప డాలని విద్యార్థులకు సూచిం చారు.సాంస్కృతిక ప్రదర్శన లు,ఇంట రాక్టివ్స్ స్టేష న్స్ కౌన్సి లింగ్ సెష న్స్ తో కార్యక్రమం వి జయ వంతంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ప్రకాష్,డాక్ట ర్ ఎండి ముస్తాక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.తిరుపతి రావు, డీన్ డాక్టర్ ఎం. శశిధర్, బీటెక్ ప్రథమ సంవత్సర ఇంచా ర్జ్ డాక్టర్ కే.రాజేష్ కన్నా,విభాధిపతులు,అధ్యాపకుల బృందం,విద్యార్థులు,తల్లి దండ్రులు తదితరులు పాల్గొ న్నారు.

# చలో బస్ భవన్

*ఆగస్టు 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తమ సమస్యల కోసం ఆర్టీసీ రిటైర్ ఉద్యోగులు ఈ నెల 21న చలో బస్ భవన్ కార్యక్రమానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వానికి, యాజమాన్యానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని, గత్యంతరం లేని పరిస్థితిలో చలో బస్ భవన్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. రిటైర్ అయి వివిధ ఇబ్బందుల్లో రావాల్సిన బకాయిల కోసం ఇవ్వబడే పెన్షన్కు, ఆరోగ్యానికి, ప్రయాణానికి సంబంధించిన విషయాల్లో కొన్ని ఇబ్బందులతో, ఇంకా కొన్ని తప్పనిసరి ఇవ్వాల్సిన సౌకర్యాల కొరకై విశ్రాంత ఉద్యోగులు పోరాటానికి పిలుపునిచ్చారు. అయితే ఆర్టీసీలోని వివిధ యూనియన్లు, రిటైర్డ్ సంఘాలు ఇప్పటివరకు వివిధ రకాల సౌకర్యాల కోసం పోరాటం చేసి కొన్ని సౌకర్యాలు కల్పించారు, వారందరికీ కృతజ్ఞతలు అంటూ వరంగల్ రీజియన్ విశ్రాంత ఉద్యోగులు బి ఎన్ రావు, గుర్తురు వెంకన్న, ఎమ్మెస్ రావు, పి మనోహర్, జి బిక్షపతి, పి. రవీందర్, ఏడు గంటల భద్రయ్య, పొగాకు సాంబయ్య. వి. కే. స్వామి, విశ్వనాథం, పైడి, షాబుద్దీన్ తదితరులు పిలుపునిచ్చారు.అయితే ప్రస్తుతం గత 7,8 సంవత్సరాల నుండి రిటైర్ అయి వివిధ రకాల బకాయిలు రాక ఎన్నో ఇబ్బందులు పడుతూ కొందరు మరణించిన సందర్భాలు ఉన్నాయి. వారి కుటుంబాలు చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. కాబట్టి తక్షణం రావలసిన డబ్బులు, సౌకర్యాలు అందాల్సిన ఉద్యోగులందరికీ పెద్దలు ఒక దిషా నిర్దేశం చేయగా జూలై 22న సిసిఎస్ ఆఫీస్ కి వెళ్లి మెమోరాండం సమర్పించి అదే రోజు బస్సు భవన్లో సిపిఎం కి సమస్యల మెమోరాండం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాల ద్వారా గాని ఒకరికొకరు చెప్పుకొని గాని ఆగస్టు 12వ తేదీన అన్ని డిపోలలో డిపో మేనేజర్ల కి విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగింది. అందులో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది పాల్గొనడం జరిగింది. ఇట్టి పత్రికా ప్రకటనల ద్వారా సోషల్ మీడియా ద్వారా కొంతమేరకు ప్రజల్లోకి, ప్రస్తుతం ఆర్టీసీ లో పనిచేస్తున్న తోటి ఉద్యోగులకు మేనేజ్మెంట్కు, ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేశారు. ఇది ముందుగానే నిర్ణయించుకున్న విషయమైనప్పటికీ సమయం దగ్గర పడుతున్న కారణంగా ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసి ఎక్కువ మంది వచ్చే విధంగా చేస్తే ఆరోజు ఎండి , ఈడి , ఎఫ్‌ఎ , సిపిఎం గార్లకు మన యొక్క వినతి పత్రాలు ఇచ్చి మనకున్న ఇబ్బందిని స్వయంగా తెలియజేద్దాం అని పిలుపునిచ్చారు. ఇట్టి విషయం ఒక్క మనకే కాకుండా మీడియాకు తెలియజేసి మేనేజ్మెంట్ కు ప్రభుత్వానికి కూడా తెలిసే విధంగా చేస్తే సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది. అనుభవం కలిగిన పెద్దలందరూ మనతోపాటు ఉన్నారు. వారి యొక్క సహాయ సహకారాలు తీసుకుంటూ ఆగస్టు 21 కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి అన్ని విధాల ఆరోగ్యం సహకరించి అవకాశం ఉన్న అందరూ అధిక పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్రమంతటి నుండి హాజరై మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగు శాంతియుత నిరసన ను తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

*ఆగస్టు 18, ప్రభాతవార్త, హన్మకొండ*

టౌన్ :తెలంగాణ బహుజన వీరుడు, ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ బాలసముద్రం బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసు కార్యాలయంలో సోమవారం రోజున నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు మూటిక రాజు యాదవ్, సుధాకర్, వినీల్ రావు, చాగంటి రమేష్, రఘు, శ్రీనివాస్ , భైరపాక ప్రశాంత్, దేవమ్మ, అజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొందరి వాడు కాదు అందరివాడు

*ఆగస్టు 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వేమురి రాధాకృష్ణ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని సోమవారం హనుమకొండ అశోక జంక్షన్ లో స్వేరో స్టూడెంట్ యూనియన్ ధర్నా నిర్వహించింది.ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి దళిత నాయకుడు అనే ముద్ర వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. స్వేరో స్టూడెంట్స్ యూనియన్( ఎస్ ఎస్ యు) హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ఆంధ్రజ్యోతి న్యూస్ ఛానల్ సాయంత్రం ఏడు గంటలకు డిబేట్ లో పాల్గొనమని చెప్పి ఏబీఎన్ న్యూస్ ఛానల్ లో ట్రోలింగ్. దళిత నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని మెయిన్ స్ట్రీమ్ మీడియాలో వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారు కేవలం దళితుల కోసమే పనిచేయడం లేదని ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి న్యూస్ ఛానల్ అధిపతి అయినటువంటి ఆంధ్రప్రదేశ్ వేమురి రాధాకృష్ణన్ కి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా ఎంతో మంది పేద విద్యార్థులకు, బడుగు బలహీన వర్గాలకు, అగ్రవర్ణాల్లో పేదల ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడిని, దళిత నాయకుడు అనే ముద్ర వేయడాన్ని సిగ్గుచేటుగా భావిస్తున్నాను,

## అసోసియేట్ ప్రొఫెసర్ లుగా పదోన్నతి పొందిన పింగిళి కళాశాల సహాయ ఆచార్యులు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 18 :*

స్థానిక పింగిళి ప్రభుత్వమహిళా డిగ్రీ !! పీజీ కళాశాల హన్మకొండ లోని తొమ్మిది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పింగళి కళాశాలలోని తొమ్మిది మంది అధ్యాపకులు డా. జి.సుహాసిని (జువాలజీ),డా. డి. సురేష్ బాబు (కంప్యూటర్ సైన్స్), డా.ఎం.అరుణ (కెమిస్ట్రీ),డా.జె.లకన్ సింగ్ (జీవాలజీ),డా.డి. సునీత (బోటనీ),డా. టి.శ్రీలత (బోటనీ),డా.పి. రాజిరెడ్డి (కామర్స్),డా. డి.రామకృష్ణారెడ్డి (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), డా.జి.రేణుక (మైక్రోబయాలజీ)లు అసోసియేట్ ప్రొఫెసర్ లుగా పదోన్నతి కల్పిస్తూ కళాశాల విద్యాకమీషనర్ ఉత్తర్వులు అందించారని, ఇది కళాశాలకు గర్వకారణమని,వారు విద్యా వ్యవస్థకు చేసిన సేవలు సర్వదా ప్రశంసనీయమని పొగిడారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తాము ఈ కళాశాలలో పనిచేస్తూ అసోసియేట్ ప్రొఫెసర్ లుగా పదోన్నతి పొందడం చాలా ఆనందాన్ని కలిగించిందనీ, తమకు సన్మానం చేసిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులకి,స్టాఫ్ క్లబ్ కు,ఉపన్యాసక బృందానికి, బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతా భివందనాలు తెలియజేస్తు న్నామనీ అన్నారు . కళాశాల స్టాఫ్ క్లబ్ సభ్యులు ,వివిధ విభాగాలాధిపతులు,అధ్యాపకులు,పి డి సుజాత , గ్రంథ పాలకుడు యుగంధర్ బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీడని వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం

( పరకాల ప్రభాత వార్త )

పరకాల డివిజన్ కు ముసురు పట్టేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా వదలకుండా కురుస్తున్నది. అక్కడక్కడా మాత్రం దంచికొడుతుండగా, లోతట్టు ప్రాంతాలు జలమయమై, రోడ్లన్నీ అధ్వానంగా మారుతుండగా, ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నది. మరోవైపు తెరిపిలేని వానతో వాగుల్లో స్వల్పంగా వరద వస్తుండగా, చెరువులు, కుంటలలోకి నీరు చేరుతున్నది.పట్టణంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. రహదారి చిత్తడిగా మారి రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీల్లో వరద నీరు పొంగి ప్రవహించింది. వర్షం వల్ల రైతులు వ్యవసాయ పనులకు వెళ్లలేదు. గత మూడు రోజులుగా ఇదే పరిస్థితి ఉందని రైతులు తెలిపారు.మూడు రోజులుగా కు రుస్తున్న వర్షాలతో పరకాల డివిజన్ లో వాగులు, కుంటలు, చెరువులు నిండుకుండలా మారటంతో ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీసు, రెవెన్యూ అ ధికారులు విస్తృతంగా చర్యలు చేపట్టారు. అన్ని గ్రా మాల్లో చాటింపులు వేయించి ప్రజలను అప్రమ త్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉం డొద్దని సురక్షి త ప్రాంతాలకు వెళ్లాలని, కరెంట్ స్తం భాలను ముట్టుకోవద్దని సూచిస్తున్నారు. వాగు లు, చెక్‌డ్యాంలు, చెరువుల వద్దకు వెళ్లొద్దని చా టింపు వేయించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నా రు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలువాలి

*పరకాల ఆగస్ట్ 18 (ప్రభాత వార్త)*

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలువాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి సూచించారు.గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, మండలం,నడికూడ, దామెర, ఆత్మకూరు మండల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు సమావేశంలో గత ప్రభుత్వ వైఫల్యాలు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించాలన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, త్వరలోనే పార్టీలో చేరికలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

*పరకాల ఆగస్ట్ 18( ప్రభాత వార్త)*

పేద ప్రజల కోసం విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శ మని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న జయం తి సందర్భంగా పాపన్న చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులు చేరడానికి ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి సర్వా యి పాపన్న ఆశయాలను సాధించడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద నీరు నిలిచి ఉండకుండా పూడిక తొలగింపు చేపట్టాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**13,22 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలు**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త



వరద నీరు నిలిచి ఉండకుండా ఎప్పటికపుడు పూడిక తొలగింపు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం వరంగల్ పరిధి 13,22 డివిజన్ ల పరిధి లోని ఏకశిలా నగర్ దేశాయిపేట రోడ్డు చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట ప్రాంతాలతో పాటు 22వ డివిజన్ పరిధిలోని కొత్తవాడ బ్యాంక్ కాలనీ మఱి వెంకటయ్య కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటేషన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూవరద ముంపు నివారణ కోసం తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం వరద నీరు వడ్డేపల్లి చెరువు లో కలువ నున్న క్రమం లో కమిషనర్ ఆ ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను అధికారులను కార్పొరేటర్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బంది హాజరు ను తనిఖీ చేసిన కమిషనర్ ఫీల్డ్ లో పనిచేస్తున్నారో లేదా జవాన్లను అడిగి తెలుసుకున్నారు, ఇద్దరు రెగ్యులర్ జవాన్లు దీర్ఘ కాలికం గా గైర్హాజరు నేపథ్యంలో వారికి వేతనం వస్తుందా తెలుసుకోవడానికి ఆన్ లైన్ లో ఎంక్వైరీ చేశారు, జవాన్ లకు సూచనలు చేస్తూ ప్లాస్టిక్ ను విక్రయిస్తున్న వారికి పెనాల్టీ లు విధించాలని, ప్రతి గృహం నుండి 100!! చెత్త సేకరణ జరగాలని, వర్షాకాలం నేపథ్యంలో వరద నీరు నిలువ ఉండకుండా ఉండడానికి ఎప్పటికప్పుడు డ్రైన్ లలో పూడిక ను తొలగించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి బసవరాజు కుమారస్వామి సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్ డిఈ సతీష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




## వరుస వర్షాల వల్ల యూరియా ట్రాన్స్‌పోర్ట్ లో జాప్యం జరిగింది

**రైతులకోసం యూరియా అందుబాటులో ఉంది**

**వ్యవసాయ అధికారి మండ రాజ్ కుమార్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి...



మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం ధర్నా చేస్తున్న క్రమంలో వ్యవసాయ అధికారి మండ రాజ్ కుమార్ పోలీస్ అధికారి ప్రవీణ్ కుమార్ స్పందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా అందుబాటులోకి తీసుకవస్తామని వరుస వర్షాలవల్ల ట్రాన్స్ పోర్ట్ తో జాప్యం జరిగిందనీ ఈ సందర్భంగా అన్నారు గోపాల్పూర్ సొసైటి మండల కేంద్రంలో యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు యూరియా కోసం మంత్రి శ్రీ.పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్ళగా జిల్లా అధికారి డిఏఓ శ్రీ.రవీందర్ సింగ్ స్పందించి 555 బస్తాల లారీ లోడ్ ను పంపించారని అన్నారు , వరుస సెలువుల కారణంగా జాప్యం జరిగిందనీ అన్నారు ప్రస్తుతం అందుబాటులో ఉందని రైతులు యూరియా బస్తాలు తీసుక వెళ్లగలరు అన్నారు, కావున రైతులు వారి పంటలకు సరిపడా యూరియాని మాత్రమే తీసుకొని వెళ్లాలని కోరడం జరిగింది, అదేవిధంగా యూరియాతో ఇబ్బంది రాకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి మండలానికి సరిపడా యూరియాను రైతులకు అందుబాటులో ఉంచుతామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తో పాటు ఎస్సై ప్రవీణ్ కుమార్ ఏఈ వో తిరుపతి. చందు తదితరులు ఉన్నారు.

## జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

వరంగల్ బ్యూరో,18 ఆగస్టు , ప్రభాతవార్త



భరతమాత ముద్దుబిడ్డ, తెలంగాణా తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి వేడుక సోమవారం జరిగింది. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డా. సత్య శారద, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, కందాల శంకర్ గౌడ్ లు గౌడ సంఘాల అధ్యక్షులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రానికి చెందిన తొలి చక్రవర్తి జన్మస్థలమైన జనగామ జిల్లాకు కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలన్నారు. ఎలాంటి టెక్నాలజీ అవకాశాలు లేని 400 సంహోత్సరాల క్రితమే గోల్కొండ కోటకు రాజయి 7 నెలలు పరిపాలన చేశాడని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీకి సమకాళీకుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫోర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు తమ సత్తా చటాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల నాయకులు గట్టు రమేష్ గౌడ్, గోపా వరంగల్ జిల్లా అధ్యక్షులు డా. బైరి లక్షి ్మ నారాయణ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, రామగోనిసుధాకర్ గౌడ్,పోశాల పద్మ గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడ ప్రవీణ్ గౌడ్, వేముల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలం బాట.. కొంగలు ఆహారం వేట

చిన్నగూడూరు,ఆగస్టు18,ప్రభాతవార్త:

వర్షాకాలం వచ్చే సమాయానికి ప్రకృతి సొయగాలు మరింత అందంగా మారుతున్నాయి. చిన్నగూడూరు మండల శివారులో రైతు పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నుతుండగా తెల్లటి కొంగలు గుంపులుగా వచ్చి ఆహారం కోసం వెతికిన దృశ్యం ఆకట్టుకుంది. పచ్చటి గడ్డిలో దాగి ఉన్న కీటకాలు, పురుగులు ట్రాక్టర్ దున్నిన వెంటనే బయటకు రావడంతో కొంగలు వాటిపై ఆహారం వేట సాగించాయి. ఎర్రటి మట్టిపై తెల్లని కొంగలు గుంపులుగా పరిగెత్తుతూ ఆహారం కోసం తహతహలాడిన తీరు కనువిందు చేసింది. ఈ అరుదైన దృశ్యాన్ని స్థానిక వార్త రిపోర్టర్ తన కెమెరాలో బంధించారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



సర్ధార్ సర్వాయి పాపన్న ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్‌లు అన్నారు. గురువారం సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యెధుడని, సామాన్య కుటుంబంలో జన్మించి గొప్ప స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నిజాం పాలనపై తిరుగుబాటు చేసి వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు యుద్ధం చేసి గుణపాఠం చెప్పారన్నారు. ఆయన పోరాటం భావి తరాకలు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వమే పాపన్న జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తుందన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, ప్రజాప్రతినిధులు, గౌడసంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్థు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్థు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న పెషంట్లతో స్వయంగా మాట్లాడి వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాదులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్యా తదితర విషజ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రధాన ఆసుపత్రిలో పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పెషంట్లకు మెనూ ప్రకారం డైట్ ఏర్పాటు చేయాలని, షెడ్యూల్ ప్రకారం వైద్యసేవలు అందించాలని, ఆసుపత్రిలో అత్యవసర సేవలతో పాటు మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరం ఉన్నచోట వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్‌ఎంవో డాక్టర్ జగదీష్‌లు ఉన్నారు.

## ఎల్కతుర్తిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి



మండలంలోని తిమ్మాపూర్ గోపాల్పూర్ తోపాటు మండల కేంద్రంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నాయకులు గౌడ కులస్తులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసే సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు. పాపన్న గౌడ్ ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ నవాబులపై తిరగబడి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర పాపన్న ది అని అన్నారు దొరలు, పెత్తందార్ల ఆదిపత్యానికి, అణచివేతకు ఎదురొడ్డి పోరాడిన వీరుడు, ద్ ధైర్యశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఈ సందర్భంగా అన్నారు ఆయన జయంతి వేడుకలు జరుపుకోవడం విశేషం ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడ యూరియా నిల్వలు

**- సరఫరా సాఫీగా జరగాలి**

**- రిజిష్టర్లు అప్‌డేట్ ఉండాలి**

**- నిరంతరం పర్యవేక్షణ ముఖ్యం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని, అధికారులు ప్రతీరోజూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా 1273.935 మెట్రిక్ టన్నులు, డీఏపీ (డై అమోనియం ఫాస్పేట్) 245.65 మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పి. (మ్యూరేట్ ఆఫ్ పొటాష్) 393.25 మెట్రిక్ టన్నులు, ఎస్.ఎస్.పి. (సింగిల్ సూపర్ ఫాస్పేట్) 386.77 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ (నైట్రోజన్ ఫాస్ఫరస్ పొటాష్) 3404.597 మెట్రిక్ టన్నులు, జిల్లా వ్యాప్తంగా మొత్తం ఎరువుల నిల్వ 501.187మెట్రిక్ టన్నులు హోల్సేల్ వ్యాపారుల వద్ద, 3953.725 మెట్రిక్ టన్నులు రిటైలర్ల వద్ద, 1054.25మెట్రిక్ టన్నులు సొసైటీల వద్ద, 203.64 మెట్రిక్ టన్నులు టీ.ఎస్. మార్క్‌ఫెడ్‌వద్ద నిల్వలు ఉన్నాయని, మొత్తం కలిపి 5815.14మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవన్నీ రైతులకు సరిగ్గా సరఫరా



అయ్యేల నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. రిజిస్టర్ లలో వివరాలను నమోదు చేసే పద్ధతి, యూరియా అమ్మకాలు సాఫీగా అయ్యేందుకు చాలా దోహదపడిందని, ఇలాగే సాగుకి సరిపడా యూరియా అమ్మకం పూర్తయ్యే వరకు వ్యవసాయ, స్పెషల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. వచ్చే పది రోజులకి గాను 800మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకూడా జరగనుందని, 5ఎకరాలు ఎక్కువగా ఉన్న రైతు యూరియా కొనుగోలు కోసం వస్తే వారి నుండి తప్పనిసరిగా పట్టాదారు పాస్‌బుక్ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఏ మండలంలో ఎంత స్టాక్ ఉందనే సమాచారం రైతులకు తెలపాలన్నారు. ఒకేషాప్ దగ్గర క్రౌడ్ కాకుండా రైతులు ఇబ్బంది పడకుండా యూరియా కొనుగోలు చేసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సన్న, చిన్న కారు రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులు ఆందోళన చెందకుండ యూరియా సరఫరా సాఫీగా సాగేలా చూడాలన్నారు. అనంతరం జనగామ పట్టణంలోని వివిధ ఫర్టిలైజర్‌షాప్ లను, గోదాంలను డీసీపీ రాజమహేంద్రనాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా తనిఖీ చేసి రిజిస్టర్‌లను అప్‌డేట్‌గా పెడుతున్నారా లేదా ఏ రైతుకు ఎన్ని బస్తాలు అమ్ముతున్నారని, అలాగే నమోదు చేసిన వివరాలు సరైనవ లేదా అని రిజిస్టర్‌లో నమోదు చేసిన ఫోన్ నెంబర్‌లకు ఫోన్ చేపించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరికైన ఇబ్బంది కలిగితే మండలవ్యవసాయ అధికారి లేదా విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. యూరియా కొనుగోలు విషయంలో ఫిర్యాదులు ఇవ్వదలిచిన వారు 8977745512 ఫోన్ నెంబర్ కి సంప్రదించాలన్నారు. అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేసి సహకరించాలన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయన్నారు. కేవలం యూరియా నే కాకుండా నత్రజని ఆధారిత కాంప్లెక్స్ ఎరువులను, నానో యూరియాను కూడా వాడవలసిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలు ఇలా ఉన్నాయి. బచ్చన్నపేట 10.516 మెట్రిక్ టన్నులు, చిల్పూర్ 82.29, దేవరుప్పుల 181.335, ఘన్‌పూర్ స్టేషన్ 172.545, జనగామ 155.32, కొడకండ్ల 56.745, లింగాలఘన్‌పూర్ 99.375, నర్మెట్ట 74.295, పాలకుర్తి 80.405, రఘునాథ్‌పల్లి 192.457, తరిగొప్పుల 21.51, జఫర్‌గఢ్ 69.93, ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీఏ, ఏఈఓలు పాల్గొన్నారు.

# విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం

**- భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందించాలి**

**- ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**రఘునాథపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకరింగ్ ల్యాబ్ లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఖిలషాపూర్ గ్రామంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గౌడ కమ్యూనిటీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖిలషాపూర్ ప్రభుత్వ పాఠశాలకు గొప్ప పేరు ఉందని, బహుజన పోరాట యోధుడు పుట్టిన గ్రామంలో ప్రతీ ఒక్క విద్యార్థి బాగా చదివి ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్య అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని, విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని



అభిప్రాయపడ్డారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందినప్పుడే దేశ అభివృద్ధి పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఖిలషాపూర్ ప్రభుత్వ పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని, విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. అలాగే మండల పరిషత్ పాఠశాలలో టాయిలెట్స్, అదనపు తరగతిగదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనేప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ, త్వరలోనే మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 200కోట్లతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం అవుతుందని, అలాగే డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే అడ్మిషన్లు పెరుగుతాయాని, ఆ దిశగా తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే తెలిపారు. ఉపాధ్యాయులు మారుతున్న ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ కావాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి కుల గణన చేపట్టిందని అన్నారు. బిసి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్ట సభలలో తీర్మానం చేసి కేంద్ర పంపించామని తెలిపారు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిసి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించకుండా మీనమేషాలు లెక్కిస్తుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం ఇష్టం లేదని ఆరోపించారు. ఖిలషాపూర్ గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలతో నిర్మాణం చేసుకోవడానికి ఇవాళ భూమి పూజ చేసుకున్నామని అన్నారు. త్వరలోనే మరో 15లక్షలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. వచ్చే జయంతి నాటికీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం చేసుకోవాలని అన్నారు. గౌడ కులస్తులు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. మీ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. బొమ్మకూరు రిజర్వాయర్ నుండి ఖిలషాపూర్ చెరువుకు నీళ్లు కావాలని అడిగారని త్వరలోనే ఖిలషాపూర్ గ్రామానికి రెండు పంటలకు సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చంద్రారెడ్డి, మాసంపల్లి లింగాజీ, తహసిల్దార్ ఫణి కిషోర్, ఎంపీడీవో శ్రీనివాస్ మాజీ సర్పంచ్ శ్రీధర్ గౌడ సంఘం నాయకులు బాల్నె వెంకన్న, బాల్నె రాజయ్య, మీసాల వీరన్న, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలుపాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



బహుజన నాయకుడు, పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి ఉత్సవాలను బి.సి.సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి బి.సి.అధికారులు, బి.సి. కులసంఘాలు, ఇతర కులసంఘ నాయకులతో కలిసి సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా కవులు, కళాకారులకు నిలయమని, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత చరిత్ర రచించి భావితరాలకు పుస్తకరూపంలో అందించాలన్నారు. అణగారిన వర్గాల, శ్రమజీవుల కష్టాన్ని దోచుకునే వారిని ఎదిరించి పోరాడి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన మహనీయుడని కొనియాడారు. చైతన్యానికి స్ఫూర్తినిచ్చిన పోరాట యోధుని గాథలు ప్రతి ఒక్కరికి తెలియలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు సంఘాలన్నీ ఒక్కతాటిపై నిలిచి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌పేరు పెట్టేందుకు ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో భాగంగా గౌడలబ్ధిదారులకు కాటమయ్య కిట్‌లను అందిస్తున్నామని, సామాజిక బాధ్యతగా గుర్తించి దాతలు ముందుకు రావాలన్నారు. జనగామ పట్టణ ముఖద్వారమైన హైదరాబాద్ రోడ్‌లో సర్దార్ సర్వాయి పాపన్నతో పాటు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటయోధుల చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, బిసి కులసంఘ ప్రతినిధులు ఇతర కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో డీసీపీ ఆకస్మిక తనిఖీ

**బచ్చన్నపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

ఎరువుల దుకాణాలను డిసిపి బి.రాజమహేంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీకి నిర్వహించారు. వ్యవసాయశాఖ మండల అధికారి విధ్యాకర్‌రెడ్డి, ఎస్ఐ హమీద్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఎరువుల దుకాణలలోని డీలరు స్టాక్ రిజిస్టర్, ఈపాస్ భౌతిక నిల్వలతో సరిపోల్చినప్పుడు తేడాలు వచ్చినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా డీలరు యూరియాని ఉద్దేశపూర్వకంగా నిల్వచేసిన, బ్లాక్ మార్కెట్ తరలించిన సదరు డీలర్‌పై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండలఅధికారి విధ్యాకర్ రెడ్డి, ఎస్ఐ హమీద్, రెవెన్యూ ఎంఆర్ఐ వంశీ, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూశాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్‌లు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మనందరి ప్రియతమ నాయకులు దొంతి మాధవ రెడ్డి ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలందరి అభిమానాలతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అదేవిధంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఎమ్మెల్యేనాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందాలన్నారు ఈ వేడుకల్లో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట సొసైటీ చైర్మన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణ రెడ్డి, మాజి సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మాజీ. కాన్సిలర్ ఎలకంటి విజయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదాసి రవి, పంబి వంశీ కృష్ణ, కార్యదర్శులు గిరిగాని రమేష్, మ్యోట రవి, నాంపెల్లి వెంకటేశ్, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మహిళ కమిటీ పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన, సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్, గండు గిరిధర్, న్యాద్నె నగేష్. లక్కర్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం



ప్రశాంత్ అధ్వర్యంలో నిర్వహించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిలుగా నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, రామలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఒబీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్ చౌహాన్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను, మండల కార్యదర్శిలు అనుముల శ్రీధర్ రెడ్డి, కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామారపు శిరీష రాము, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాటివర్తి నాగేంద్రమ్మ, ఈదునూరి దిలీప్, సంగని వెంకన్న బోడ ప్రవీణ్, దూదిమెట్ల రాజమొళి, మాజీ ఎంపీటీసీ రవి, రావుల రాజు, సుంకరబోయిన రాజశేఖర్, కొయ్యడ రాంబాబు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో.....:** నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డికేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చార్ల శివారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బొసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుటుంబ రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండి అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వేముల సంపత్ రెడ్డి, అజ్మీర తిరుపతి, వెంగల్ దాస్ రమేష్, శ్రీపతి సుమన్, జంగిల్ మోహన్, ఎరుకలి నరేష్, సంకోజు మధుసూదన చారి, పైడి, సిద్ద సంతోష్, మందడి శ్రీనివాస్ రెడ్డి, మండల్ నాయకులు ద్యాగల కృష్ణ, తేజావత్ సమ్మయ్య, యాకయ్య, జనపతి రెడ్డి, భూక్య భాస్కర్, నాగరాజు, నరేష్, పోల్ దాసరి శ్రీనివాస్, బొళ్ల రాము, శ్రీకాంత్, మాసంపల్లి ప్రభాకరు, కన్నెబోయిన సురేష్, గాజు బిక్షపతి, దండు కర్ణాకర్, నరేష్, సుధాకర్, హరీష్, కిషన్, లక్ష్మణ్, చోటు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నిజాయితీ చాటిన ఆర్టీసీ కండక్టర్ సాపిత రాధిక

### -అభినందించిన నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మి

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన టీఎస్03జడ్0535 నెంబర్ గల ఎక్స్‌ప్రెస్ బస్సు ఆదివారం ఉదయం భద్రాచలం వెళ్ళింది. తిరిగి అదే రోజు సాయంత్రం హన్మకొండకు బయలుదేరింది. ఆ బస్సులో విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్ నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన సాపిత రాధిక ఈ652275 తన బస్సులో ఒక ప్రయాణికుడు సీట్లోనే మర్చిపోయిన బ్యాగును గుర్తించింది. ఆమె విధులు ముగించుకొని రాత్రి బస్సు దిగుతుండగా బ్యాగ్ ను తనిఖీ చేసి చూడగా అందులో 10 వేల రూపాయల నగదు ఉండడం గమనించింది. వెంటనే ఇట్టి విషయాన్ని నిజాయితీగా ఆన్ డ్యూటీ లో ఉన్నటువంటి సెక్యూరిటీ కానిస్టేబుల్ పృద్వీకి తెలియజేసి బ్యాగ్ లో ఉన్నటువంటి ఆధార్ కార్డు ఆధారంగా నర్సంపేట ప్రాంతానికి చెందిన పుల్లూరి చక్రపాణిగా గుర్తించారు. ఆధార్ కార్డు ద్వారా అతనికి సమాచారం అందించి డీఎం కె. ప్రసూనలక్ష్మి ఆదేశానుసారం సెక్యూరిటీ కానిస్టేబుల్ పృద్వీ, కంట్రోలర్ మొగిళి ఆధ్వర్యంలో కండక్టర్ రాధిక ప్రయాణికుడు పుల్లూరి చక్రపాణికి రూ. 10 వేల నగదును అందజేసి నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచింది. ఈ సందర్భంగా డీఎం ప్రసూనలక్ష్మి రాధికను అభినందించారు.

## జానపదానికి జవసత్తువలు నింపి ప్రపంచానికి చటి చెప్పిన

### మహోన్నతుడు శంకర్ సారంగపాణి

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

జానపదానికి జవసత్తువలు నింపి ప్రపంచానికి చటి చెప్పిన మహోన్నతుడు శంకర్ సారంగపాణి అని నర్సంపేట డివిజన్ సంస్కృతిక శాఖ అధ్యక్షులు తాళ్ళపెల్లి చంద్రమోళి గౌడ్ అన్నారు. వరంగల్ శంకర్ సారంగపాణి యాదిలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ ఈనెల ఆగస్టు 21గురువారం రోజున హన్మకొండ లోని మిని రవింద్రభారతి కాలోజి కళాక్షేత్రంలో జరిగే జానపద కలా జాతర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతు జానపదానికి జవసత్తువలు నింపి ప్రపంచానికి చటి చెప్పిన వ్యక్తులు వరంగల్ జానపద ఆనిముత్యాలు శంకర్ సారంగపాణిలు అని కొనియాడారు. శ్రమను మరిచేందుకు జన గొంతుక నుండి పుట్టుకొచ్చిన జానుల పదమే జానపదం. ఆనాడు ప్రపంచాన్ని సహితం ఆశ్చర్యానికి గురిచేసిన గొప్ప గాయకులు శంకర్ సారంగపాణి ఆలపించిన గేయాలే నిదర్శనం అని కనియాడారు. శంకర్ సారంగపాణితో కలసి తిరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మారుమూల గ్రామంలో ఉన్న సాధారణ కళాకారులమైన మేము తాళ్ళపెల్లి చంద్రమోళి గౌడ్, గుండేటి వెంకటేశ్వర్లు గౌడ్, మహ్మద్ అక్బర్ పాషా అనే మేడపెల్లి వాస్తవ్యులం శంకర్ సారంగపాణితో అనేక కార్యక్రమలలో కలసి పాల్గొన్నామని అన్నారు. వారి స్ఫూర్తితో మను ముందుకు నడవాలని వారి పాటలను తెలంగాణా నలుమూలల వ్యాపింపచేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర సంస్కృతిక శాఖ అధ్యక్షులు బాబర్. సంస్కృతిక జిల్లా అధ్యక్షులు ఏనుగు నారయణ సంస్కృతిక శాఖ డివిజన్ కార్యదర్శి సుధాకర్, నర్సంపేట డివిజన్ కళాకారులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి అభ్యాసన కృత్యమేళా

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అభ్యాసన కృత్యమేళాలు ఉపయోగపడతాయని నర్సంపేట మండల విద్యాధికారి కొర్ర సారయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అభ్యాసన కృత్యమేళ ను సోమవారం నిర్వహించారు. కృత్యమేళాలో 60 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు వారి పాఠశాలలో తయారుచేసిన కృతమేళా ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించారు. కృత్యమేళకు 236 ఎగ్జిబిట్స్ రావడం జరిగింది. తెలుగులో 61 గణితంలో 60 ఆంగ్లంలో 78 సైన్స్ లో 37 ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో తయారు చేసినటువంటి ఎగ్జిబిట్స్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉన్నాయ న్నారు.. ఎగ్జిబిట్స్ ను విద్యార్థులకు బోధనకు వాడాలని సూచించారు. ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ లలో 10 ఎగ్జిబిట్స్ ను ఉత్తమ ఎగ్జిబిట్స్ ను ఎంపిక చేసి జిల్లాకు పంపినట్టు ఎంఈఓ సారయ్య వెల్లడించారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు కృత్యమేళలో పాల్గొని సృజనాత్మకమైన ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విజ్‌డమ్ విద్యార్థుల ఎంపిక

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ స్కూల్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో వరంగల్ ల్లోని ఓ సిటీ గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో విజ్ డమ్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20, 21న గురుకుల విద్యాపీఠ్ హై స్కూల్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లాలో జరిగే పోటీలలో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎ. చందన, 9వ తరగతికి చెందిన బి. రాంప్రసాద్ పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరచి జాతీయ స్థాయిలో రాణించడం తమ లక్ష్యమని విద్యార్థులు పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపల్ ఫహీం సుల్తానా, కోచ్ రాజేష్, మధు, ప్రశాంత్ కుమార్, రియాజ్ లతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# ఏరియా లో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి, ఖర్చును తగ్గించాలి

**భూపాలపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ అవగాహన సమావేశాలలో భాగంగా కేటీకే 1భూగర్భ గనిలో సోమవారం నిర్వహించిన అవగాహణ సమావేశంలో భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ ఎస్ డి ఎల్ యంత్రాలను నిర్ధేశిత లక్ష ్యం లు వచ్చే విధంగా బొగ్గు నడపాలని భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై



అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులు గైర్ హాజరు తగ్గించాలని విధులకు రాని ఉద్యోగులను ఉద్యోగులను సంస్థ లో నుంచి తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని కావున ఎలాంటి వారినైనా సంస్థ ఉపేక్షి ంచబోదని తెలిపారు . ఉద్యోగులు నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తే కంపెనీ ఏ విధమైన సహాయ సహకారాలకు వెనకాడ బోధని తెలియజేశారు. ఉద్యోగులు తెలిపిన సలహాలు సూచనలను వెంటనే అమలయ్యేలా కృషి చేస్తానని తెలియజేశారు. మహిళా ఉద్యోగులకు కూడా కొత్తగా కేటీకే 5 ఇంక్లైన్ భూగర్భ గనిలో ఒక డిస్ట్రిక్ట్ అతి త్వరలోనే మహిళల ఉద్యోగులకు కేటాయిస్తున్నామని, మహిళలు, బొగ్గు ఉత్పత్తిలో తోడ్పాటు అందించాలని జిఎం సూచించారు . కావున ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి ఏరియాను ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం. కవీంద్ర, ఎ జీఎం ఐ.ఈ. డి . జోతి, ఎ జీఎం ఈ!! ఎం మాల ఎర్రన్న, డీజీఎం క్వాలిటీ కృష్ణ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ ఉపేందర్ , సీఎంఓఐ ప్రెసిడెంట్ నజీర్, కేటీకే1 ఇంక్లైన్ మేనేజర్ తిరుపతి , సంక్షేమ అధికారి వేల్పుల కిషోర్, ఏఐటియుసి బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్రీడా కమిటీ ఎన్నిక

**భూపాలపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా202526 సంవత్సరము కు గాను వర్క్ పీపుల్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ అసోసియేషన భూపాలపల్లి ఏరియా యొక్క క్రీడల కమిటి ని, ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగినది స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ గా పాక దేవయ్య ఆపరేటర్, కేటికే8, జనరల్ కెప్టెన్ మెడ. మల్లేశ్ సెక్యూరిటి గార్డ్ , ఎస్ పీసీ, మరియు వివిధ క్రీడలకు సంబందించిన కెప్టెన్ లను ఎన్నుకోవడం జరిగినది అని ఏరియా అధికార ప్రతినిది కావూరి మారుతి తెలియజేయడం జరిగినది.

అద్యక్షులు శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి జనరల్ మేనేజర్ ,ఉపాద్యక్షులు శ్రీ ఎస్ కవీంద్ర ఎస్ఓటు జనరల్ మేనేజర్, ప్రధాన సమన్వయ కర్త కావూరి మారుతి వ ర్స న ల్ మేనేజర్, గౌరవ కార్యదర్శి పి శ్రావణ్ కుమార్ సీ ని య ర్ పర్స నల్ ఆఫీసర్ ,ఆర్గనైజింగ్ కార్యదర్శి పర్స శ్రీనివాస్ స్పోర్ట్స్ సూపర్ వైసర్ సమన్వయ కర్త పాక దేవయ్య యస్డీఎల్ ఆపరేటర్ , కెటికే – 8 ఇంక్లైన్

**వివిధ క్రీడలకు సంబందించిన కెప్టెన్‌లు :** జనరల్ కెప్టెన్ మెడ. మల్లేశ్ సెక్యూరిటి గార్డ్ , ఎస్ !! పీసీ డిపార్ట్మెంట్ , ఫుట్ బాల్ కెప్టెన్ టి. పురుషోత్తం సీనియర్ మైనింగ్ సర్దార్ , కెటికే – 1 ఇంక్లైన్ , హాకి కెప్టెన్ సిహెచ్. ప్రసాద్ సపోర్ట్ మెన్ , కెటికే – 5 ఇంక్లైన్,క్రికెట్ కెప్టెన్ జి. నాగేశ్వర్ రావు ఫిట్టర్ , కెటికే – ఓసి 3 , కబడ్డీ కెప్టెన్ బి. గణేశ్ సి యస్ ఎల్ , కెటికే – 6 ఇంక్లైన, వాలీ బాల్ కెప్టెన్ జబ్బ. లక్ష్మయ్య జనరల్ అసిస్టెంట్ , కెటికే – 1 ఇంక్లైన్ ,బాల్ బ్యాడ్ మెంటన్ కెప్టెన్ ఇ .మల్లయ్య యం వి .డ్రైవర్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ ,బాస్కెట్ బాల్ కెప్టెన్ పాక. శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్ , పర్సనల్ డిపార్ట్మెంట్ , లాన్ టెన్నిస్ కెప్టెన్ పి. శ్రీరాములు యస్డీఎల్ ఆపరేటర్, కెటికే – 1 ఇంక్లైన్, క్యారమ్ కెప్టెన్ బూడిద. శ్రీనివాస్ హెడ్ ఓవర్ మెన్ , , కెటికే – 1 ఇంక్లైన్ , చెస్ కెప్టెన్ జి. రాజ్ కుమార్ ఫిట్టర్ , సివిల్ డిపార్ట్మెంట్ , టేబల్ టెన్నిస్ కెప్టెన్ ఆకుల. శ్రీనివాస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్ , షటిల్ బాడ్మింటన్ కెప్టెన్ వేముల. ఓదెలు సెక్యూరిటి గార్డ్ , ఎస్ !! పీసీ డిపార్ట్మెంట్ , బాడీ బిల్డింగ్ ,పవర్ లిఫ్టింగ్ !! వైట్ లిఫ్టింగ్ కెప్టెన్ పుట్ట. ప్రకాష్ ఈపి ఆపరేటర్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ , కల్చరల్ కెప్టెన్ అడిచర్ల. శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్ , కెటికే – 1 ఇంక్లైన్ , స్విమ్మింగ్ కెప్టెన్ కె .రాజమౌళి సపోర్ట్ మెన్ , కెటికే – 1 ఇంక్లైన్, అథ్లెటిక్స్ కెప్టెన్ బానోత్. రమేశ్ ట్రామర్ , కెటికే – 6 ఇంక్లైన్ , వుమెన్స్ కెప్టెన్ పి. శ్వేత స్టాఫ్ నర్స్ , ఏరియా హాస్పిటల్ ఎన్నికయ్యారు.



# మధ్యభారతంలో ఆదివాసులపై పాలకులు కొనసాగిస్తున్న మారణకాండను ఆపివేయాలి

**భూపాలపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 ఆగస్టున అంబేద్కర్ భవన్, హన్మకొండలో ఆదివాసి హక్కులు కార్పొరేటీకారణ, కగార్ హత్యాకాండ కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ అధ్యక్షతన బాతాళ రాజన్న భవన్,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం నందు కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ చార్వాక , తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయినటువంటి జీవించే హక్కును సైతం పాలకులు కాల రాస్తున్నారని, స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి మాత్రం చెందడం లేదన్నారు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల వైఫల్యమే అని అన్నారు. మధ్య భారతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు, విద్యార్థి మేధావి మహిళా ప్రజా సంఘాల నాయకులు మరియు అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు ఈనెల 24న జరగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు రత్న కిరణ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు గడ్డం లావణ్య, తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దాసరి రమేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సిలివేరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో సిఐ నరేష్ కుమార్ పూజలు

**భూపాలపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వరునికి పూలమాలలు సమర్పించి వార్షికోత్సవం సందర్భంగా పూజ లు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సిఐ నరేష్ కుమార్ ను కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా పుల్ల ప్రభాకర్

**చిట్యాల, ఆగస్టు 18ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో ని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో టైపిస్ట్ గా పనిచేస్తున్న పుల్ల ప్రభాకర్ ను మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ పొలిటి బ్యూరో సభ్యుడు, ఎంఈఎఫ్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బోడ్డు దయాకర్ తెలిపారు. అలాగే మహాదేవపూర్ మండలంలో నీ బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన పుల్ల సాంబయ్య మాదిగను ఉపాధ్యక్షుడిగా. రెవెన్యూ శాఖలో ఆఫీస్ సబార్డినేటర్ గా పని చేస్తున్న దాట్ల భాస్కర్ మాదిగ ను. కలెక్టరేట్ ఆఫీసులో సబర్డినేట్ గా పనిచేస్తున్న పెండ్యాల దిలీప్ మాదిగను జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా నియమించారు. తమ నియామకానికి సహకరించిన మందకృష్ణ మాదిగ. అధ్యక్షులు అరిశం స్వామిమాదిగ ప్రధాన కార్యదర్శి శనిగరపు భద్రయ్య మాదిగలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పవిత్రాలు సమర్పించిన వేద పండితులు

**భూపాలపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



భూపాలపల్లి మంజూరునగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గత రెండు రోజులుగా భక్తి శ్రద్దలతో,ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ ద్వితీయ వార్షికోత్సవ, పవిత్రోత్సవ కార్యక్రమంలో భాగంగా పవిత్రోత్సవ రెండవ రోజు ఉదయం విశ్వక్ సేన పుణ్యాహవాచన, స్వామివారికి నిత్య హోమం,అభిషేకం,పవిత్ర బిమంత్రన, ఉక్త హోమాలు, పవిత్రాల సమర్పణ మరియు తీర్దగోష్టి కార్యక్రమాలను వేద పండితులు శ్రీ భవనారాయణచార్యులు వారి బృందం నిర్వహించారు. అనంతరం వెలగందుల శంకరయ్య సుజాత దంపతులు భక్తులకి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డి కుటుంబ సమ్మెతంగా పాల్గొన్నారు. అదే విధంగా సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణంలో నేతాజీ వర్ధంతి

**భూపాలపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో సుభాష్ కాలనీ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తాండ్ర హరీష్ గుంపుల రాజేష్ బరిగెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన వైద్యం అందించాలి

**-కార్పోరేట్‌కు దీటుగా వెన్నెల ఆసుపత్రిలో సౌకర్యాలు**

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు18, ప్రభాతవార్త: ప్రజలకు వైద్యులు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటిలోని స్థానిక విజ్ఞానభారతి డిగ్రీ కళాశాల ఎదురుగా, కోఆపరేటివ్ బ్యాంకు ప్రక్కన కళ్లెం వీరారెడ్డి కూమార్తె జ్యోత్స్నరెడ్డి, సుధీర్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన వెన్నెల తల్లి,పిల్లల ఆసుపత్రిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవ సాటి మనిషికి సహాయం చేసే అత్యంత గౌరవప్రదమైన వైద్యవృత్తిలో మరింత అభివృద్ధి చెందాలని ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గతంలో గర్భిణీ స్త్రీలు ప్రసవం కావాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేదని ఇప్పుడు అలాంటి



ఇబ్బంది లేకుండా మన వెన్నెల తల్లిపిల్లల ఆసుపత్రి అన్ని హంగులతో, నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఆసుపత్రిలో అనుభవం కలిగిన వైద్యులతో పాటు అన్నిరకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లను సీట్లో కూర్చోబెట్టి వారికి అక్షింతలు వేసి దీవించారు.

-ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జ్యోత్స్నరెడ్డి, సుధీర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని హంగులతో అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రసూతి అయ్యేవారికి నార్మల్ డెలివరి అయ్యేలా కృషిచేస్తామన్నారు. అన్నిరకాల పరీక్షలు తక్కువ ఫీజుతో ల్యాబ్ కూడా అందుబాటులో ఉందన్నారు. పేషంట్ల సౌకర్యార్థం లిఫ్టును కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నవజాత శిశువుకు ప్రత్యేక నాణ్యమైన వైద్య చికిత్సలు అందించడమే మా ప్రత్యేకత అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మురళినాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉమ, నెహ్రూనాయక్, అర్జున్‌రెడ్డి, భారతి, అశోక్, జగన్మోహన్‌రావు, చంద్రశేఖర్, కుమారస్వామి, రూప్‌లాల్, వెంకట్, రంజిత్‌రెడ్డి, నాయకులు సాదుల శ్రీనివాస్, విజయసారథి, అజయ్‌సారథి, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, ముస్తాఫా, నాయుడు, శ్రేయోభిలాషులు ఈ.ఉప్పలయ్య,



బుద్యనాయక్, నట్టె రవి, బందువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# బోదకాలు నివారణకు మందుల పంపిణీ

బయ్యారం, ఆగస్టు18, ప్రభాతవార్త:



జాతీయ బోదకాలు నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలో బోదకాలు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం భూతి బోదకాలు నివారణ మాత్రల ఉపయోగాల గురించి వివరించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిచెందకుండా చర్యలు తీసుకోవాలని, దోమ తెరలు వాడాలన్నారు. ముందు జాగ్రత్తగా డిఈసి, హైవర్ మెక్టిన్, ఆల్బెండజోల్ మాత్రలను మింగటం వలన వ్యాధి రాదన్నారు. ఆగస్టు 25వరకు మాత్రల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ కళావతి తదితరులు ఉన్నారు.

# వీధి కుక్కలను ప్రత్యేక కేంద్రానికి తరలించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు18, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 36వ వార్డులోని వీధి కుక్కలను ప్రత్యేక కేంద్రానికి తరలించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఐదారు కుక్కలు ఒకే దగ్గర ఉండి చిన్నపిల్లలు, వృద్ధుల వెంట పడి గాయాల పాలు చేస్తున్నాయన్నారు. పట్టణంలో రోజురోజు జనాభా పెరుగుతున్న దృష్ట్యా పారిశుద్ధ్య సమస్య పెరుగుతుందని మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వర్షాకాలం సందర్భంగా కాలువల్లో నీరు నిలిచి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వార్డులో ప్రత్యేక డ్రైవ్ కింద వంద మంది సిబ్బందిని పెట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా కాలనీలో వీది దీపాలు లేవని, కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ అధికారులు సత్వరమే సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాంనాయక్, రావుల రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిన్నగూడూరు, ఆగస్టు18, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని లబ్దిదారు నికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ట్లు మండలపార్టీ అధ్యక్షుడు వ ా ం ్ బ ో ం ు న వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు చెక్కును లబ్దిదారునికి పంపిణీ చేసినట్లు తెలిపారు. పేదవారికి లబ్ది చేకూర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తుల రమేష్, నాయకులు ఉపేందర్, ఆదాం, శ్రీను తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలి

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు18, ప్రభాతవార్త:



ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించి ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెస్త సంపూర్ణ, ధారా స్నేహబిందులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం ఎదురుగా ధర్నా నిర్వహించి సంబంధిత వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నా చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌ను, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొచ్చిందని, దీంతో రాబోయే రోజుల్లో అంగన్వాడి వ్యవస్థ రద్దు అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం సరైంది కాదన్నారు. గత 50ఏళ్లుగా పిల్లలకు విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ మానసిక శారీరక అభివృద్ధికి పాటుపడుతున్నామని అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. ఈ విధానాన్ని తక్షణమే మార్చుకొని అంగన్వాడిలకు అదనపు వేతనం చెల్లించి పిఎం శ్రీ, ప్రైమరీ స్కూళ్ల బాధ్యతను అప్పగించాలన్నారు. అదేవిధంగా తెలంగాణలో ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, వాసం దుర్గారావు, సులోచన, సంధ్య, నీల, లలిత, లీల, ఆండాలు, సరోజ, విజయ, పద్మ, సుజాత, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్ సోమన్న

చిన్నగూడూరు, ఆగస్టు18, ప్రభాతవార్త:



స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 15న ఆయా విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సోమన్నకు అతను చేసిన సేవలకు గాను ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# పాత పెన్షన్ సాధనకై పిఆర్‌టియు కృషి

బయ్యారం, ఆగస్టు18, ప్రభాతవార్త:




పాత పెన్షన్ సాధనకై పిఆర్‌టియు నిరంతరం కృషిచేస్తుందని పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ అన్నారు. సోమవారం సంబందిత కరపత్రాన్ని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ దగ్గర జరిగే సిపిఎస్ అంతం కొరకు మహాధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, పాత పెన్షన్ విధానం ఓపిఎస్ సాధనే లక్ష్యంగా అందరు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీలం శ్రీనివాస్, గాయత్రి, సుధాకర్, సునీత, టిఎస్ సిపిఎస్ ఈయు అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న అందరికి ఆదర్శం

బయ్యారం, ఆగస్టు18, ప్రభాతవార్త



బహుజన రాజ్యస్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అందరికి ఆదర్శమని మండల గౌడసంఘం నాయకులు కత్తిరమేష్‌గౌడ్ అన్నారు. సోమవారం సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం, బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. తన పోరాటాలతో నాటి పాలకులను గడగడలాడించిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# బిజేపి కుట్రనే యూరియా కొరత : కాంగ్రెస్

నెల్లికుదురు,ఆగష్టు 18,ప్రభాతవార్త

కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలైన తెలంగాణ,కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న సంక్షేమాలను ఓర్వలేకనే అయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయడానికి బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రనే ఈ యూరియా కొరత అని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ అరోపించారు.సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ…తెలంగాణ



రైతులకు 8.3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తున్నట్లు హామీ ఇచ్చి కేవలం 5.3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వడంతోనే బిజెపి ప్రభుత్వం చేస్తున్న యూరియా కుట్ర బహిర్గతమౌతుందని,ఈ కుట్రనే ప్రతి రైతు అర్ధం చేసుకుని బిజెపికి రైతులు బుద్ది చెప్పాల్సిన సమయం వస్తుందన్నారు.కేంద్రం యూరియా కుట్ర చేస్తుంటే 8మంది ఉన్న బిజెపి ఎంపిలు ఒక్కరు మాట్లాడటం లేదన్నారు.తెలంగాణ రైతుల యూరియా గోస బిజెపి ప్రభుత్వానికి తగులుతుందని హెచ్చరించారు.ఇప్పటికైన మోడీ ప్రభుత్వం తెలంగాణరాష్ట్ర రైతులకు కావల్సిన యూరియాను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాస్కర్‌నాయక్, మంగిలాల్,రావుల సతీష్ నాయకులు కొప్పు శ్రీను,రాజు, లింగ్యనాయక్,గుగులోతు సునిత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వేద పండితులు యజ్ఞలతో

### 20న మాల ముత్యాలమ్మ గుడి ప్రతిష్ట

### హాజరుకానున్న ఎంపి,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ తాజ,మాజీలు

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

నెల్లికుదురు,ఆగష్టు 18, ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లికుదురులో నూతన మాల ముత్యాలమ్మ గుడి నిర్మాణం చేపట్టిన క్రమంలో ప్రారంభోత్సవం ఈ నెల 20న మాల ముత్యాలమ్మ గుడి ప్రతిష్టను వేద పండితులు యజ్ఞులు,వేద మంత్రోఛ్చాయల మధ్య ఉదయం 7గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటలకు విగ్రహ ప్రతిష్ట జరుగనున్నట్లు నెల్లికుదురు మాల ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ….ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అద్దెంకి దయాకర్,స్థానిక శాశన సభ్యులు డాక్టర్ మురళీనాయక్,ఎంపి బలరాం నాయక్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు,జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సెన్‌నాయక్,మాజీ ఎంపి మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తోపాటు మండలానికి సంభందించిన పార్టీలకతీతంగా వివిధ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు హాజరయ్యే మహోత్తర కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన ప్రజలు,మాల సహోదరు ఇదే ఆహ్వానంగా భావించి అధికసంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయ్‌పాపన్న

నెల్లికుదురు,ఆగష్టు 18,ప్రభాతవార్త



దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితమే కుల,మత,జాతి వర్గ విభేదాలు లేని సమాజంకోసం కృషి చేసిన బహుజన పోరాటయోదుడు,గొప్ప సామాజిక బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి నేడు నిర్వహింకోవడం గర్వించతగ్గ విషయమని కల్లుగీత కార్మికసంఘం మండల అధ్యక్షులు రాగిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పాపన్న విగ్రహం వద్ద ఘనంగా పలువురు అతిదులు,నాయకులు, గౌడసంఘం నాయకులు .పెద్దలతో కలిసి పాపన్న విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బత్తిని అనీల్‌గౌడ్,పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,సూదగాని ఉపేందర్ గౌడ్,పాడేటి యాకయ్య గౌడ్,గుండ్లపల్లి వెంకన్నగౌడ్,గద్దం యాలాద్రిగౌడ్, సుదాకర్‌గౌడ్,సూదగాని రమేష్ గౌడ్,దొనికన రాజుగౌడ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినకల రమేష్

నరసింహుల పేట.. ప్రభాతవార్త ఆగస్టు 18..



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినకర రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఎమ్మెల్యే సహకారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ పాత కొత్త అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేరు రామకృష్ణ అలవాల శ్రీనివాస్ మహబూబ్ ఖాన్ గుండ గాని వెంకన్న వెంకట్రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకై పిఆర్‌టియు పోస్టర్ ఆవిష్కరణ

నెల్లికుదురు,ఆగష్టు 18, ప్రభాతవార్త



సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న ఇందిరాపార్కులో పిఆర్‌టియు ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు సంబందించిన పోస్టర్‌ను సోమవారం మండల పిఆర్‌టియు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్‌రెడ్డి చేతుల మీదుగా అవిష్కరించినట్లు అసంఘం మండల అధ్యక్షులు కొత్త నర్సింహారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ… కాంట్రిబ్యుటరీ పెన్షన్ ఉద్యోగ,ఉపాధ్యాయులకు శాపంగా మారిందన్నారు. సిపిఎస్ అంతమొందించే వరకు హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి,మాజీ అధ్యక్షులు యుగేందర్‌రెడ్డి,రాష్ట్ర బాద్యులు బి సాయిలు,లక్ష్మన్,జిల్లా బాద్యులు శ్రీనివాస్,సాయిప్రసాద్,జీవన్‌కుమార్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న 375 వ జయంతి వేడుకలు

నరసింహుల పేట… ప్రభాత వార్త ఆగస్టు 18..



నరసింహుల పేట మండలం పెద్ద నాగారం గ్రామంలో సోమవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బహుజన కులాల నాయకులు ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ బహుజన హక్కుల కోసం బహుజనులంత ఒక తాటిపై ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్తులు ఆయా కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం సొసైటీ ముందు రైతులు ఆందోళన

నర్సింహుల పేట… ప్రభాత వార్త ఆగస్టు 18..

యూరియా కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు సోమవారం రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా కోసం వ్యవసాయ పనులన్నింటిని వదిలేసి ప్రతిరోజు సొసైటీ కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్నప్పటికీ తమకు యూరియా అందగా తమ పంటలు వేసిన పంటలు వేసినట్లే ఉన్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమ పంటలకు కావలసిన యూరియాని అందించాలని రైతుల డిమాండ్ చేశారు.

## కస్తూర్బా పాఠశాలలో

### ఇంటర్ అగ్రికల్చర్ క్రాఫ్‌లో అడ్మిషన్లకై ఆహ్వానం

నెల్లికుదురు,ఆగష్టు 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని 'స్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో అగ్రికల్చర్ క్రాఫ్,ప్రొడక్షన్‌లో 40 సీట్ల కొరకు అడ్మిషన్లకై ఆసక్తి కలిగిన అభ్యర్దుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలతో తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ…ఈ కోర్సులో చేరడానికి పదవ తరగతి పాసైన బాలికలు మాత్రమే ధరఖాస్తు చేసుకొవాలని,అదే విదంగా పాఠశాలలో 6వ తరగతిలో 20సీట్లు,7వ తరగతిలో 10సీట్లు ఈ విద్యాసంవత్సరం మిగిలి ఉన్నందున అయా తరగతుల్లో ప్రవేశాలను తీసుకొనున్నట్లు తెలిపారు.

## పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 18



బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గౌడ సంఘం పెద్దలు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధించేందుకు, ప్రతీ ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. బైరు వెంకటయ్య గౌడ్, బైరు అశోక్ గౌడ్, మద్దెల సుధాకర్ గౌడ్,బైరు శ్రీనివాస్ గౌడ్,కొయ్యడి యాకాంతం గౌడ్, బైరు పెద్ద సత్తయ్య గౌడ్, పంజాల వాసుదేవ్ గౌడ్, పలువురు గౌడ సంఘం నాయకులు వివిధ

## కేజీబీవీ పాఠశాలలో ఖాళీ పోస్టు భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరణ

### మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్‌రావు

నరసింహులపేట… ప్రభాతవార్త ఆగస్టు 18…

కేజీబీవీ నరసింహుల పేట పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా సిఆర్టీ ఇంగ్లీష్ పోస్ట్ ఖాళీ భర్తీ కోసం దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్‌రావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఆసక్తి ఉన్నవారు కేజీబీవీ నరసింహుల పేట పాఠశాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

## బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో



గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

గూడూరులో సోమవారం రైతుల ఆందోళనతో తెల్లవారింది. ఉశోదయ ప్రశాంత సమయం రైతుల నినాదాల హోరుతో మారుమోగింది. కోడికూత పొద్దుకే వివిధ గ్రామాల నుండి మహిళలతో సహా తరలివచ్చిన రైతులు యూరియా కొరకు గూడూరు చేరుకొని పిఏసిఎస్ కార్యాలయం వద్ద క్యూ కట్టారు. యూరియా వస్తుందేమోనన్న ఆశతో కొన్ని గంటలపాటు వేచి చూసిన రైతులు ఆ అవకాశం లేదని తెలియడంతో ఒక్కసారిగా ఆందోళన బాట పట్టి రోడ్డెక్కారు. వెంటనే యూరియా తెప్పించి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసు, వ్యవసాయశాఖ అధికారులు అక్కడికి చేరుకొని రైతులను శాంతింపజేసే ప్రయత్నం చేసారు. ఈ క్రమంలో అధికారులకు, రైతులకు మధ్య కొద్ది సేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. రాస్తారోకో చేస్తున్న ప్రాంతం జాతీయ రహదారి కావడంతో ఇరువైపుల పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్‌లు ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి యూరియా దిగుమతి కాగానే అందరికి అందే విధంగా చూస్తామని నచ్చచెప్పడానికి యత్నించారు. కాగా రోజుల తరబడి పనులు మానుకొని యూరియా కొరకు తిరుగుతున్నా సరిపడ యూరియా లభ్యం కావడం లేదని, గంటల కొద్ది క్యూలో నిలబడితే ఒక బస్తా ఇస్తున్నారని, ఇలా ఎన్ని రోజులు ఇబ్బంది పడాలని రైతులు అధికారులను నిలదీసారు. రైతుల ఆగ్రహానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే...రోజు లాగే యూరియా కొరకు రైతులు సోమవారం తెల్లవారుజామున్నే గూడూరు పిఏసిఎస్‌కు చేరుకున్నారు. మూడు రోజుల క్రితం పిఏసిఎస్‌కు రెండు లారీల యూరియా రాగా సుమారు రెండు వేల మంది భారీ క్యూ కట్టగా అందుబాటులో ఉన్న మేరకు 800 పైచిలుకు రైతులకు యూరియా పంపిణీ చేసి మరో 400 మందికి ముందస్తు టోకన్లు జారీ చేసారు. మూడు రోజుల సెలవుల తర్వాత మళ్లీ యూరియా వస్తుందన్న ఆశతో సోమవారం పిఏసిఎస్‌కు చేరుకున్న రైతులు రెండు గంటలపాటు వేచి చూసి చివరకు యూరియా అందుబాటులో లేదని తెలియడంతో ఆగ్రహంతో రోడ్డు మీదికి చేరుకున్నారు. ఎట్టకేలకు పోలీసు, వ్యవసాయశాఖ అధికారుల విజ్ఞప్తి మేరకు రైతులు తమ ఆందోళన విరమించుకొని అక్కడి నుండి వెళ్లిపోయారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



వర్షాలకు గోడలు కూలి నిరాశ్రయులుగా మారే పరిస్థితి ఉన్న మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన వంగ ఐలమ్మ, రజితలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బిసి రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వంగ రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గత నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించుకున్న పెంకుటింటిలో ఈ కుటుంబం నివాసముంటున్నారని, ఇటీవల కురుస్తున్న వరస వర్షాలకు ఇల్లు దెబ్బతిని కూలిపోతున్నదన్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకు గ్రామ ఇందిరమ్మ కమిటీ వారు కూడా ఆమోదించారని అన్నారు. ఇంటి గోడ కూలిపోయిన విషయం తెలుసుకున్న తహసిల్దార్ కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు సానుకూలంగా హామి ఇచ్చారని, వంగ ఐలమ్మ పేరున ఇల్లు మంజూరుకు ఏవైనా నిబంధనలు అడ్డొస్తే దివ్యాంగురాలైన ఆమె కూతురు రజిత పేరుమీద ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రవి విజ్ఞప్తి చేసారు.

# ఖిలషాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన ఎం ఎల్ ఏ శ్రీహరి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 18

: స్థానిక రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకరింగ్ ల్యాబ్ లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఖిలషాపూర్ ప్రభుత్వ పాఠ శాలకు గొప్ప పేరు ఉందన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్య అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని, విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందినప్పుడే దేశ అభివృద్ధి పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఖిలషాపూర్ ప్రభుత్వ పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందా మని,ప్రతిపాదనలు సిద్ధం చేయండని సంబంధిత అధికారులను కోరారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. అలాగే మండల పరిషత్ పాఠశాలలో కూడా టాయిలెట్స్,అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ, త్వరలోనే మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం అవుతుందని, అలాగే డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే అడ్మిషన్లు పెరుగుతాయాని, ఆ దిశగా తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని, వారు మారుతున్న ప్రమాణాలకు అనుగుణంగా అప్ గ్రేడ్ కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల సంక్షేమ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 18 :

స్థానిక స్టేషన్ ఘనపూర్ కేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయ నున్నట్లు,వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించ నున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం పాఠశాల ఆవరణలో ఉన్న గడ్డి, చెట్ల పొదలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల భవనాలను, వాటర్ ప్లాంట్, కిచెన్ పరిసరాలను, విద్యార్థులను భోజనాలను పరిశీలించారు. అనంతరం క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పవడుతున్నారా, క్లాసులు సరిగా జరుగు తున్నాయా అనే వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఐటిడీఏ పిఓ కి ఫోన్ చేసి స్టేషన్ ఘనపూర్ గిరిజన బాలికల సంక్షేమ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలనీ, అందుకు సంబందించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండే జూనియర్ కళాశాల ప్రారంభం కావాలని కోరారు. జూనియర్ కళాశాల నిర్వహణకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, తహసీల్దార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార దిక్సూచి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

. ప్రభాతవార్త సుబేదారి:

సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డా,,చిర్ర రాజు, బీసీ జాక్ చైర్మన్ సంగం రెడ్డి సుందర యాదవ్ మాట్లాడుతు దాదాపు 300 సంవత్సరాల క్రితమే సబ్బండ వర్గాలైన 12 మంది సైన్యంతో మొదలైన గెరిల్లా యుద్ధం దాదాపుగా 1200 మంది సైన్యం తయారు చేసుకొని ఆనాటి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి దాదాపుగా 22 కోటలు నిర్మించిన బహుజన తొలి చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గోల్కొండ కేంద్రంగా ఏడు నెలలు పరిపాలన కొనసాగించాడని నేటితరం అదే స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం అడుగులు వేయాలని వారు తెలియజేశారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, గౌడ సంఘం నాయకులు ప్రభాతవార్త సుబేదారి: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధించిన ఘనతను గుర్తు చేసుకున్నారు.




# సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

...కేసముద్రం ఆగస్టు 18 ప్రభాతవార్త..



..మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్, సర్దార్ పాపన్న గౌడ్ యొక్క త్యాగస్ఫూర్తి, పోరాట పటిమ, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల గర్వకారణమని, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జయంతి వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చారు.

# మిత్రుని కుటుంబానికి చేయూత

.కేసముద్రం ఆగస్టు 18 ప్రభాతవార్త..



...మండలం లోని ఇంటికన్నె గ్రామానికి చెందిన బీపురు భిక్షపతి ఇటీవల మృతి చెందడంతో ఆయన తల్లికి కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 200304 వదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.15వేల నగదు, ఒక క్వింటా బియ్యం సోమవారం అందజేశారు. బాల్యమిత్రుడు మృతిచెందడంతో స్నేహితులంతా స్పందించి వృద్ధురాలైన ఆ తల్లికి సహాయాన్ని అందించారు. కొడుకు చనిపోయిన బాధలో ఉన్న ఆ తల్లికి బాల్య మిత్రులంతా ఓదార్పును ఇవ్వడమే కాకుండా మనోధైర్యాన్ని కల్పించారు. స్నేహితున్ని గుర్తుంచుకొని సహాయాన్ని అందివ్వడం పట్ల ఆ బ్యాచ్ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎదుబావుల జలపాతానికి వెళ్లకుండా భారీ బందోబస్తు

గంగారం ఆగస్టు 18 ప్రభాతవార్త..

గంగారం :ఏదు బావుల జలపాతం ప్రమాదకరంగా ఉండడం వల్ల పోలీస్ వారు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన పర్యాటకులు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు పర్యాటకులు జలపాతం వద్ద కు వెళ్లకుండా జలపాతం కు వెళ్లే రహదారిపై భారీ బందోబస్తు నిర్వహించారు ఈ జలపాతం వద్ద ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతునందున జలపాతం సందర్శనకు ఎటువంటి అనుమతులు లేవు అని పోలీస్ మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏడు బావుల జలపాతం వద్ద భారీ బందోబస్తు నిర్వహిస్తు, పర్యాటకులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు...



# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టిసారించాలి

**- ఎరువుల లభ్యతపై వీసీద్వారా మంత్రి తుమ్మల**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్ నుండి డీసీపీ రాజమహేంద్రనాయక్, జిల్లా వ్యవసాయా అధికారి అంబికాసోనితో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ వీసీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మనదగ్గర గతంలో ఉన్న 2లక్షల మెట్రిక్ టన్నులస్టాక్‌తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని



అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, రైతుబీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్‌లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45రోజుల పాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండలస్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలులేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరాపై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3లక్షల మెట్రిక్ టన్నులకోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్‌ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండలస్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా, శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీసీ లో పంచాయతీ రాజ్, మార్కెటింగ్, ఉద్యనవన తదితర శాఖల అధికారులు, ఎడీఎ, ఎంఈఓ పాల్గొన్నారు.

# అష్ట దిగ్భంధంలో 15అటవీ గ్రామాలు..!

**-నిండుకుండలా ప్రవహిస్తున్న వాగులు**

**-స్థంభించిన రవాణా వ్యవస్థ..**

**-పొంగి పోర్లుతున్న వాగులు, వంకలు**

**-నిత్యవసరాలు లేక అల్లాడుతున్న అటవీ ప్రాంత ప్రజలు**

**-అటవీ గ్రామాలకు రాకపోకలు బంద్**

మహాముత్తారం, ఆగష్టు 18, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని అటవీ గ్రామాలు పూర్తిగా అష్ట దిగ్బంధం అయ్యాయి. వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. నిత్యవసరాలు లేక అటవీ గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు. గత మూడు, నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వాగులు తీవ్రతరంగా ఉప్పొంగి పోతున్నాయి. వాగులు ఉప్పొంగడంతో మహాముత్తారం మండలంలోని అనేక గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. కొన్ని ఇండ్లు కురుస్తున్న వర్షాల కు నేలమట్టమయ్యాయి. మూగ జీవాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో విగతజీవులవుతున్నాయి. వరి, పత్తి చేనులు నీట మునిగి అన్నదాతలకు నష్టం చేకూర్చాయి. మండలంలోని ఉట్లపల్లి-పోలారం మధ్య గల రోడ్డాము ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచి పోయాయి. ట్రాక్టర్‌ల ద్వారా ప్రజలు గ్యాస్ సిలీండర్‌లను తెలచ్చుకుంటు కాలం ఏల్లదీస్తున్నారు. అదేవిధంగా సింగారం-పందిపంపుల మధ్య గల కొండోని వాగు పొంగి పోర్లుతుంది. మండలంలోని సింగారం, స్థంభంపల్లి(పీకే), రేగులగూడెం, కొత్త రేగులగూడెం, పాత బోర్లగూడెం, గాజరాంపల్లి, పెగడపల్లి, ప్రేంనగర్, కనుకునూర్, రెడ్డిపల్లి, సింగంపల్లి, యత్నారం, నర్సింగాపూర్ గ్రామాలు జల దిగ్బంధంలో ఉన్నాయి. ఎవరి ఇండ్లలో వారు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. కేశవపూర్-పెగడపల్లి మధ్య గల పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కాగా బోర్లగూడెంలో వరద నీరు ఇండ్లలోకి చేరింది. దీంతో ప్రజలు నిరాశ్రయులుగా మిగిలిపోయారు. బాహ్య ప్రపంచం కనపడక అటవీ గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు. ఇలాగే మరికొన్ని రోజులు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిస్తే మరింత తీవ్రతరంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఓవైపున అడదడపగా అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నా కానీ అట్టి సహాయాలు 100% వారికి అందడం లేదనే చెప్పుకోవచ్చు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ఉండాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించిన కానీ కొంతమంది అట్టి ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సహాయక చర్యలు అందించడంలో తమకేంటిలే అన్నట్లు వారు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం జలదిగ్బంధమైన 15అటవీ గ్రామాలకు సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

# నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



జిల్లాలో నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటిలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేట్ షాపుల ద్వారా యూరియా విక్రయించాలని, అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపామని, అందుకు అనుగుణంగా సంబందిత మండలస్థాయి అధికారులు రైతుల వివరాలు ఆధార్‌కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో యూరియాను సరఫరా చేయాలన్నారు. అనవసర వదంతులు రైతులు నమ్మవద్దని, కొంతమంది అక్రమ నిల్వాలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారిపై చర్యలు తప్పవన్నారు. మండలస్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయాలని, పిఓఎంఎస్, ఆన్‌లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా వరదలు పెరిగే అవకాశం ఉందని జిల్లావ్యాప్తంగా ప్రత్యేక అధికారులు ప్రధాన కార్యాలయంలోనే ఉండాలని, నిత్యం నివేదికలు సమర్పిచాలని, ప్రజలకు ఎలాంంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించరాదన్నారు. వీలైతే టెకెన్ స్మార్ట్‌ల ద్వారా అమ్మకాలు జరుపాలని అన్నారు. అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు పలు సూచనలు చేశారు.

# సిపిఎస్‌ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**జనగామ టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

సెప్టెంబర్ 1, 2004 తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరచాలని, సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పిఆర్టియు టీఎస్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నా పోస్టర్‌ను జనగామ జిల్లా కేంద్రంలో గల కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పీఆర్‌టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి, జీటీఇజెఎసి జిల్లా అధ్యక్షులు ఎండి.ఖాజాషరీఫ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి షరతులు, కాంట్రిబ్యూట్ లేని విధంగా 30సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ఉద్యోగి విరమణ అనంతరం ఎలాంటి అస్యూరెన్స్ లేకుండా ఉన్నటువంటి షేర్‌మార్కెట్ పెట్టుబడులపై ఆధారపడిన స్థిరమైన పెన్షన్‌లేని లోపభూయిష్టమైన , అసంబద్ధమైన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని అలాగే గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ



మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాతపెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని అది ఉద్యోగి హక్కు అని పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కుఅని, 1982లో సుప్రీం కోర్ట్ తెలిపిందన్నారు. టీజీఇజెఎసీ జిల్లా అధ్యక్షులు ఎండి.ఖాజాషరీఫ్ మాట్లాడుతూ ఉద్యోగి విరమణ అనంతరం పెన్షనర్ ఎలాంటి గ్యారెంటీ పెన్షన్ లేక టెన్షన్‌గా బ్రతకవలసి వస్తుందని, ఐదు సంవత్సరాలు మాత్రమే ప్రజాప్రతినిధిగా పనిచేసిన వారికి మాత్రం జీవితాంతం పెన్షన్ ఉందని దశాబ్దాల కాలం సేవలందించిన ఉద్యోగికి మాత్రం పెన్షన్ లేదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం మళ్లీ కొత్తగా ఏకీకృత పెన్షన్ అనే మరో కొత్త మోసానికి తెరదీసిందని సిపిఎస్ గాని యుపిఎస్ గాని రెండు ఉద్యోగి పాలిట శాపంగా ఉన్న పెన్షన్ విధానానికి బదులుగా పాత పెన్షన్ విధానం మాత్రమే కావాలని, ఎలాంటి చెందా విధానంలేని పెన్షన్ విధానం కావాలనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ విద్రోహదినం సెప్టెంబర్ 1న సంఘం ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాలో ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు తమ బాధ్యతగా పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేసి ప్రభుత్వానికి మన పోరాట స్ఫూర్తిని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఇజెఎసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోర్నిలియస్, ఆంజనేయులు వివిధ మండలాల పీఆర్‌టీయు టీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొగ్గారపు శ్రీనివాస్, సీతారామయ్య, మహిపాల్ రెడ్డి, మిర్యాల రమేష్, బికోజి, అంబటి నగేష్, బి నరేందర్, లక్ష్మణ్ బాబు, డి పుల్లారెడ్డి, కే.మధుసూదన్, సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి పంచాయతీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే అనంతరం జిల్లా అధికారులతో భారీవర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతివంటి అంశాలపై సమీక్షించారు.జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారువర్షాలకు శిథిలావస్థకు చేరిన భవనాల్లో ప్రజలను ఉండనీయరాదని అదేవిధంగా పొంగిపొర్లుతున్న వాగులు వంకలు దాటినీయరాదని తెలియజేశారు. క్షేతస్థాయిలో అధికారులు పర్యటిస్తూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ, రెవెన్యూశాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఫర్టిలైజర్స్ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా, మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్‌వేయించాలని, దోమలు ప్రబలే అవకాశం ఉన్నందున ఫాగింగ్ చేపట్టాలన్నారు. డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వంటి జ్వరాలు రాకుండా ఫీవర్ సర్వేకు చర్యలు తీసుకోవాలన్నారు.కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర పరిస్థితులల్లో కంట్రోల్ రూమ్ నెంబర్‌కు 9052308621 సమాచారం అందించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు ఇందిరమ్మ ఇండ్లకు సరఫరా చేసే ఇసుకలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, ఆర్డిఓ గోపి రామ్, డిప్యూటీ కలెక్టర్లు కొమురయ్య, సుహసిని, డిఆర్‌డిఓ వసంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు తక్షణమే పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



గ్రీవెన్స్‌లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులు ఆయా సంబంధిత శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమంలో 34దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు జారీ చేస్తూ సమగ్ర వివరాలు సేకరించి పరిష్కరించనున్నట్లు తెలియజేశారు.ఈ గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డిఓ గోపిరామ్, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, కొమరయ్య, డిఆర్డిఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపికైన ఆశ్రమ ఉన్నతపాఠశాల విద్యార్థులు

**జనగామ టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



ఇంటర్నే షనల్ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్థాయి 15సంవత్సరాలలోపు విభాగంలో వాలీబాల్ క్రీడలు ఈనెల 16 నిర్వహించారు. కాగా, ఈ క్రీడల్లో జనగామకు చెందిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలురు పాఠశాల విద్యార్థులు డి.గౌతమ్ (8వ తరగతి), కె. షశాంక్ (9వ తరగతి) అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరు ఈనెల19 నుండి 20వరకు హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొననున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం తెలిపారు.విద్యార్థులకు శిక్షణ అందించిన జె.ఉపేందర్, పాఠశాల స్టాప్ సెక్రటరీ బి.వాసు అలాగే ఉపాధ్యాయులు బి.జయరాం, రాములు, రాజయ్య, చత్రు, సారయ్య, స్వరూప తదితరులు వారిని అభినందించారు.

# బీఎస్‌పీ ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు

**జనగామ టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వ్యక్తి కాదని, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిబద్ధతను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ బహుజనుల హక్కుల కోసం పోరాడుతుందని, అణగారిన వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యం అన్నారు. పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యం స్థాపన దిశగా ముందుకు సాగుతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసి మెంబెర్ తాండ్ర లావణ్య, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్, నాయకులు రాజశేఖర్, తాండ్ర సిద్దులు, చిలుముల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపన్న జయంతి వేడుకలు

**బచ్చన్నపేట, ఆగష్టు 18 ప్రభాతవార్త:**

సర్దార్ సర్వాయి పాపన్న 375జయంతి వేడుకలను బచ్చన్నపేట మండలకేంద్రంతో పాటు పలుగ్రామాలలో సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూడల కనకయ్య గౌడ్, బాలకిషన్ గౌడ్, ముశిని రాజు గౌడ్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, ముసిని భాను గౌడ్, గణేష్ గౌడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మంటపాలకు నిబంధనలు తప్పనిసరి

**తరిగొప్పుల, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



గణేష్ మంటప నిర్వహకులు భక్తిశ్రద్ధలతో రాబోయే 27 తేదీ నవరాత్రులను నిర్వహించుకోవాలని గుగులోతు శ్రీదేవి అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆదేశానుసారం ఎస్సై మాట్లాడుతూ గణేష్ మంటప నిర్వహణకు పోలీసు అనుమతి తీసుకోవాలని, మంటపాల ఎత్తు, స్థల యజమాని అనుమతి తీసుకొని తదితర సమాచారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెబ్సైట్ లో ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. వృద్ధులకు చదువుకునే విద్యార్థులకు ఆటంకం కలగకుండా మండపాలలో డీజేలకు అనుమతి లేదని, చిన్న లౌడ్ స్పీకర్లను సమయానుకూలంగా వినియోగించుకోవాలని, ఎవరినీ కించపరిచే ప్రసంగాలు, పాటలు పాడడం నిషేధం అని తెలిపారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారని, మండపాలలో ఏదైనా అనుమానాస్పద వస్తువులు ప్లాస్టిక్ సంచులు, బ్యాగులు, వ్యక్తులే కాని కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100కి కానీ పోలీస్ అధికారులకు కానీ సమాచారం అందించాలని అన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**- సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి**

**రఘునాథపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని, గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గణపతి మండపాలు ఏర్పాటు చేసుకునే సభ్యులు పోలీసులు వారు లింకును ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. రూరల్ పరిధిలోని లింగాలగణపురం రఘునాథపల్లి, చిల్పూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ప్రజలు, యువకులు గమనించగలరని కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**తరిగొప్పుల, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతిని పురస్కరించుకొని తరిగొప్పుల మండలకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి పోచయ్య గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శ్రీదేవి పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులకు జరిగిన అన్యాయంపై నిజాంతో పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్అని, ఆ మహనీయుని సేవలు మరువలేనివన్నారు. పలువురు మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని ఆకాంక్షించిన వ్యక్తి పాపన్న గౌడ్ అని ఆయన సూచించిన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జొన్న గొని శ్రీనివాస్, బారసా మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, చిలువేరు లింగం, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, అర్జుల మధుసూదన్ రెడ్డి, ముద్దసాని వెంకటరెడ్డి, దామెర ప్రభుదాస్, బత్తిని సురేందరు, వంగరామరాజు, ఆవుల శ్రీను,జాగిరి మల్లయ్య, కొయ్యడ రాజు, జాగిరి రాజు, తీగల లింగం, జాగిరి వెంకటేశ్వర్లు, వంగ భీమయ్య, భూష యాదగిరి, నేతుల సత్తయ్య, అంకం రాజారామ్, కొండ కుమార్, పలుచని రమేష్, తాళ్ల పెల్లి శ్రీను, తీగల వినేష్, జాగిరి రంజిత్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## బహుజన ఆశాదీపం సర్వాయిపాపాన్న

**నర్మెట, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



బహుజన ఆశాదీపం సర్దార్ సర్వాయి పాపన్న నాటి చక్రవర్తులకు దడ పుట్టించిండాని కళ్ళు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గోపుగోని యాదగిరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి నాటి మొగల్ చక్రవర్తి వెన్నులో దడ పుట్టించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. పాపన్నను ప్రతీఒక్కరు స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపగోని శ్రీధర్, గోపగోనిస్వామి, ముకుంద వేణు, యాదగిరి సత్తయ్య, నరేష్, రాకేష్, లక్ష్మణ్, రవి, సుదర్శన్, సతీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

**బచ్చున్నపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ కోరారు. సోమవారం తహసీల్దార్ రామానుజచారికి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కేసిరెడ్డిపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం సర్వే నంబర్లు 390, 391 ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసి ఇండ్లులేని నీరు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిందన్నారు. అందులో కొంతమంది ఇండ్లు కట్టుకోగా మిగతా భూమిని కొంతమంది ఇళ్ల స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొని లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు వెంటనే విచారణ చేపట్టి అర్హులైన ఇండ్లులేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. లేనియెడల సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో ఇల్లులేని నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ మండల నాయకులు బైరగోని బలరాములు, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, రామగళ్ల అశోక్, ఇంజఎల్లయ్య, రాళ్ల బండి కనకచారి తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధాసాయంతో సర్దార్ సర్వాయి పాపన్న డాక్యుమెంటరీ

**రఘునాథపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



మొఘల్ రాజులను ఓడించి, గోల్కొండ ఖిలా మీద బహుజన జెండా ఎగరవేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని ఖిలాషాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, హింద్ మజ్దూర్ సభ నాయకులు ఈశ్వర్ ప్రసాద్, గద్దర్ గళం వ్యవస్థాపకులు కొల్లూరు సత్తయ్య, జర్నలిస్ట్ ముద్దం స్వామి ఘనంగా పాపన్నకు నివాళులర్పించారు. తుదిశ్వాస వరకు బహుజన రాజ్యం కోసం పోరు సలిపిన పాపన్న స్ఫూర్తిని కొనసాగించి, ఆయన ఆశయాలను నెరవేర్చాలని పాశం యాదగిరి పిలుపునిచ్చారు. పీడిత కులాలను ఏకం చేసి పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ వీరత్వానికి పాపన్న ప్రతీక అన్నారు. జర్నలిస్ట్ ముద్దం స్వామి కృత్రిమ మేధ (ఏఐ టెక్నాలజీ) సహాయంతో నిర్మిస్తున్న పాపన్న డాక్యుమెంటరీ పోస్టర్ ను ఖిలాషాపూర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న కోట వద్ద ఆవిష్కరించారు. ఆకాశ దీపాలు వెలిగించి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, బహుజన వాదులు. ప్రజాసంఘాల నాయకులు, పాపన్న ఆశయ వారసులు తదితరులు పాల్గొన్నారు.

**- సర్వాయి పాపన్న సేవలను స్మరించుకోవాలి..:**

గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసిన బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపాన్న తన పోరాటాలతో మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిండని మాజీ ఎంపీపీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వై కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కోయడ మల్లేష్, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, బొక్క చంద్రారెడ్డి, కావటి ముత్యాలు, బండి కుమార్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కోళ్ల రాజు గౌడ్, మార్కలా మహేందర్ రెడ్డి, మల్కాపురం శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమలు అన్నిరంగాల్లో రాణించాలి

**నర్మెట, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



కురుమ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలని జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచ రాములు పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కురుమ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశం పేర్ని రవి అధ్యక్షతన జరగగా, కంచ రాములు పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ కులస్తులు పోటీ చేయాలని, వారి విజయానికి అందరం ఐక్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేతో మాట్లాడి కురుమ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో మిమ్మల్ని అన్ని రంగాల్లో ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు బొల్లం అజయ్, గాదె మహేందర్ రెడ్డి, గోరిగా రవి, లోనే శ్రవణ్ కుమార్, పెర్నె రవి, గుండా వెంకటయ్య, మల యాకయ్య, అనిల్, మహేందర్, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం

**చెన్నారావుపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఇందుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళివచ్చి వెదుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ మాట్లాడుతూ అన్నదానం చేపట్టడం ఎంతో సంతోషమన్నారు. ఇలానే కార్యకర్తలు, నాయకులు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అట్టహాసంగా కృత్యమేళా

**నల్లబెల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండలంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులచే కృత్యమేళా ను నిర్వహించారు. ఈ కృత్యమేళాకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేందుకు వీలుగా టిఎల్ఎం తయారుచేసి ప్రదర్శించారు. ఈ మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కృత్య మేళాకు నల్లబెల్లి మండల ఎంఈఓ అనురాధ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బోధనలోని సామర్థ్యాలను అర్థవంతంగా వివరించేందుకు ఈ టిఎల్ఎం లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా టి.ఎల్.ఎమ్ లను ఉపయోగించి వారి నుండి ఆశించిన అభ్యసన సామర్థ్యాలను రాబట్టేందుకు ఇవి ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఆయా పాఠశాలల నుంచి టి.ఎల్.ఎమ్ లను తయారుచేసి తీసుకొచ్చిన ఉపాధ్యాయులు వాటిని ఏ విధంగా ఉపయోగించాలో వివరిస్తూ ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుంచి వచ్చిన టిఎల్ఎం లలో పది బెస్ట్ టి.ఎల్.ఎమ్ లను ఎంపిక చేసి జిల్లా స్థాయి కృత్య మేళాకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కృత్య మేళలో నల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసంత, మేడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల నుంచి సబ్జెక్టుకు ఒకరు చొప్పున ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక కార్యక్రమంలో రైతులకు అవగాహన

**నల్లబెల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

ఏరువాక సాగుబడి రైతులకు అవగాహన కార్యక్రమం లో భాగంగా ముచ్చింపుల తండా గ్రామ పంచాయతీ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రజిత బన్న రైతులకు అధిక యూరియా వాడకాన్ని నివారించడం,నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని అందరూ అలవాటు చేసుకోవాలని,వ్యవసాయ ఇన్‌పుట్‌ల బిల్లులను జాగ్రత్త చేయడం, పురుగుమందుల అధిక వాడకాన్ని నివారించడం, భూసార పరీక్షల ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వాడకం మరియు నేల సారాన్ని మెరుగుపరచడానికి పచ్చి ఎరువు పంటను పెంచడం, పంట మార్పిడి, అధిక సాంద్రత కలిగిన పత్తి మొదలైన వాటిపై అవగాహన కల్పించారు.రైతు రిజిస్ట్రేషన్ లో రైతులందరూ రైతు వివరాలు నమోదు చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈవో శివ కుమార్, రైతులు సాంబయ్య, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ సిపిఎస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త



పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం భోజన విరామ సమయంలో నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లబెల్లి మండల విద్యాశాఖ అధికారిని అనురాధ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అంబి వసంత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పిఆర్టియు టీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో నిర్వహించే శాంతియుత మహాధర్నాను విజయవంతం చేయడానికి మండలంలోని ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సీపీఎస్ ను రద్దు చేసుకుని పాత పెన్షన్ విధానాన్ని సాధించుటకు ప్రతి ఉపాధ్యాయుడు హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బానోత్ కృష్ణ, రాష్ట్ర బాధ్యులు డి శ్రీధర్ బాబు, లడే రవీందర్, సిహెచ్ రాజేందర్ , రామస్వామి, సతీష్ జిల్లా బాధ్యులు కందకట్ల నాగరాజు,ళీ శ్రీనివాస్ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఈ పెద్దన్న, వేణు కుమార్, రాజన్ బాబు, మంజుల అనిత, సిఆర్పిలు ఎస్ రాజేందర్,జేరాంబాబు,డీవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగాయ చెరువు మత్తడికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలంలోని గోవిందా పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రంగాయి చెరువు మత్తడి పోస్తుండగా నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పసుపు కుంకుమ పువ్వులతో పూజ చేసి కొబ్బరికాయలు కొట్టరు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చార్ల శివారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రఘుపతి, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్రెడ్డి, మండల యువ నాయకులు దేగల కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వేంగాల్ దాస్ రమేష్, జంగిల్ మోహన్, పైడి, మండల్ నాయకులు తేజావత్ సమ్మయ్య, యాకయ్య, రవీందర్రావు, భూక్య భాస్కర్, నరేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

కాటారం, ఆగస్టు 18, ప్రభాతవార్త

తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఆ మహనీయుడి విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత సంఘం కార్యదర్శి, దామరకుంట మాజీ ఎంపిటీసీ మారగోని శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల మంజూరికి మంత్రి శ్రీధర్‌బాబు హామీ

### -కృతజ్ఞతలు తెలిపిన రేగులగూడెం జీపి ప్రజలు

కాటారం, ఆగస్టు 18, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సీసీ రోడ్లు మంజూరి చేయమని విజ్ఞప్తి చేసినట్లు రేగులగూడెం మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు తెలిపారు. ఈమేరకు మంత్రి శ్రీధర్‌బాబు వెను వెంటనే స్పందించి సీసీ రోడ్ల మంజూరికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందుకుగాను మంత్రి శ్రీధర్‌బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రేగులగూడెం మాజీ సర్పంచ్ ఐలినేని నవీన్ కుమార్, గంధం బాలరాజు, గంధం భీమయ్య, పాగే సురేష్, పాగే సమ్మయ్య, కుమ్మరి నగేష్, జిముడ పెద్దరాజయ్య, జనగాం నారాయణ, మారపాక లింగయ్య, సోదారి రాజమల్లు, సోదారి మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### -జిల్లా ప్రజావాణిలో 31 దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలతో దరఖాస్తులు అందచేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అందచేసిన వినతులను పారదర్శకంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో 31 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కల్లెక్టర్, విజయలక్ష్మి ్ర, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాధితులు నిర్భయంగా తమ సమస్యలు తెలపాలి..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

బాధితులు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ సమస్యలను పోలీసులకు తెలపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 18 మంది నుంచి పిర్యాదులు స్వీకరించి, పలువురు బాధితులతో మాట్లాడి, వారి సమస్యలు విని అక్కడికక్కడే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సామాజిక న్యాయం కోసంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అధికారులు, గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడని కొనియాడారు. దోపిడి, భూస్వాముల, పెత్తం దారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17 వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తం దారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు. గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 మంది నుండి 12 వేల మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్పవీరుడని అన్నారు. ప్రజలలో సమానత్వం, ధైర్యం, దేశభక్తిని పెంపొందించేలా కృషి చేసిన పాపన్న జీవితాన్ని నేటి ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని, అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన శుభాశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్ర, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, గౌడ సంగం జిల్లా అధ్యక్షులు పభాకర్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, గౌడ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా నందీశ్వరుని 2వ వార్షికోత్సవం

### -గణపేశ్వరునికి నందీశ్వరుడికి రుద్రాభిషేకం

### -స్వామివారికి బిల్వార్చన

### -శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు

గణపురం, ఆగస్టు 18, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం నందీశ్వరుని రెండవ వార్షికోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ లు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. 2023 ఆగస్టు 18న నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో నందీశ్వరుని ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం రెండవ వార్షికోత్సవం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం త్రివేణి సంగమం జలాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నందీశ్వరుని వార్షికోత్సవంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. ఆలయంలో నందీశ్వరుని ప్రతిష్ఠించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్

*పరకాల ఆగస్ట్ 18 (ప్రభాత వార్త)*

పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ కోరారు. సోమవారం పరకాల విద్యాధికారి రమాదేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయని, దీనిలో భాగంగా పట్టణంలోని మల్లారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల రేకులు వర్షంతో తరగతి గదుల్లో నీరు చేరి విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎక్కువ సంఖ్య ఉండి ఉపాధ్యాయులు



లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతుంది అన్నారు.మధ్యాహ్నం భోజన కార్మికులకు బిల్లులు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, శివ, అరుణ్ పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో ఘనంగా రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*. రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు*

18రాయపర్తి మండల కేంద్రంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ప్రాంగణం శుభాకాంక్షలతో సందడిగా మారింది.వేడుకల అనంతరం సేవా కార్యక్రమాల భాగంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, వందలాది నిరుపేదలకు, అన్నదానం స్వీకరించారు. అదేవిధంగా, కాంగ్రెస్ నాయకులు, యువజన శ్రేణులు కలిసి రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. మంచి నీటి క్యాన్లను కూడా పంపిణీ చేశారు..ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులను అభినందిస్తూ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి స్వయంగా ప్రశంస పత్రాలను అందజేశారు.



సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అత్యంత అవసరమని, రక్తదానం చేయడం ప్రాణాలను రక్షి ంచే పవిత్రమైన సేవ అని ఆమె పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను విజయవంతం చేశారు.

## భాజపాపై అసత్య ఆరోపణ లు చేయడం తగదు

*ఐనవోలు,ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ,ఎన్ని కల కమిషన్ కుమ్మక్కై ఓట్ల చో రీకి పాల్పడిందని రాహుల్ గాం ధీ చేసిన ఆరోపణలు నిరాధా రమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మాదాసు ప్రణయ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ బిజె పి పార్టీ ఓట్ల చోరీకి పాల్పడిం దని,దేశంలో అల్లర్లు,అలజడ లు సృష్టించే విధంగా భాజాపా పై అసత్య ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్ని కల కమిషన్ పై నిరాధారమైన ఆరోపణలు చేసి రాహుల్ గాం ధీ తన ప్రతిష్టను దిగజార్చు కుంటున్నారని అన్నారు.ఓటు చోరీ జరిగినట్లయితే తెలంగా ణ,కర్ణాటక ,హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వచ్చిందో చెప్పాలని ఆయన ప్ర శ్నించారు.



కార్యక్రమంలో బిజె పి మండల ప్రధాన కార్యదర్శు లు పొన్నల రాజు,మడ్డి రవితే జ, మండల కార్యదర్శి ఆడెపు వి క్రమ్,జిల్లా నాయకులు గుం డెకారి కోటేశ్వరరావు,బొల్లపెల్లి మహేష్,ఆడెపు భాస్కర్,సూ దుల రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి వెంకటనారాయణ,అనుముల ఆగరెడ్డి,కొట్టం మోహన్,గట్ల శ్రీను,అమరావతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

*ప్రభాతవార్త సుబేదారి:*



ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన 185 వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన వినతులపై కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులను వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ



ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి వినతులను పెండింగ్ లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డీఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి మెట్టు సోదరుల ఆర్థిక సహాయం

*బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త:*



మండలంలోని నెమరగోముల గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి సోదరులు రూ. 50,116 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని పలువురు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆలయం లో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంకూరి నాగరాజు, సంకూరి కృష్ణ, పాలకూర జంగయ్య, సంకూరి బాలయ్య, ఆముదాల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 18 ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయ మని గౌడ సంఘం అధ్యక్షులు సూదగాని మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కూరెళ్ళ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూడలిలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి సూదగాని మల్లేష్ గౌడ్ స్థానికులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సూదగాని మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర జాంగిర్ గౌడ్, మెంబర్స్ ఎరుకల సోమయ్య గౌడ్, బూరుగు నరసింహ గౌడ్, ఎరుకల సత్తయ్య గౌడ్, కప్పల వెంకటయ్య గౌడ్, సంఘం నాయకులు ఎరుకల స్వామి గౌడ్, సుదగాని శ్రీహరి గౌడ్, కప్పల బాలరాజ్ గౌడ్, బుర్ర వెంకటయ్య గౌడ్, సుదగాని లక్ష్మయ్య గౌడ్, ఎరుకల రవి గౌడ్, తోరుపునూరు ఉప్పలయ్య గౌడ్, సుదగాని రమేష్ గౌడ్, కోరకొప్పుల మహేష్ గౌడ్, బూరుగు శంకరయ్య గౌడ్, శీలం వెంకటేష్ గౌడ్, బూరుగు నరసింహ గౌడ్, ఎరుకల యాదయ్య గౌడ్, పొన్నం రాజమల్లు గౌడ్, గుండు సత్తయ్య గౌడ్, గనగాని యాదయ్య గౌడ్, రంగు రమేష్ గౌడ్, గనగాని ముత్యాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 18 ప్రభాతవార్త:*

మండలంలో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బిక్కేరు వాగులో వరద నీరు చేరడంతో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం మండల కేంద్రంతో పాటు కొరటికల్, మొరిపిరాల, రాయిపల్లి, కామనిగూడెం, రహీం ఖాన్ పేట, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

